కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 07, ఆగస్టు 2026 16 పేజీలు





బియ్యం బుక్కేస్తున్నారు..!

2లో

సీఎంఆర్ ఇవ్వడంలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం

జిల్లాలో పేరుకుపోయిన భారీగా బకాయిలు

కేసులు నమోదు చేస్తున్న సివిల్ సప్లై అధికారులు

దాదాపు రూ.90కోట్ల వరకు బకాయిలు

లక్ష్మీగణపతి, అన్నపూ మిల్లులపై కేసు నమోదు

కోనరావుపేట రూరల్ ప్రభాతవార్త: జిల్లాలో రైతుల నుంచి సేకరించిన వరిధాన్యాన్ని మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి పంపిచాల్సిన కష్టమ్స్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ప్రక్రియలో రైస్ మిల్లర్లు మాయజాలం చేస్తున్నా రు. రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కోట్ల రూపాయల విలువ గల బియ్యాన్ని ఇవ్వకుండా కొందరు మిల్లు యజమానులు తప్పించు తిరుగుతున్నారు. నాలుగు రోజుల క్రితం కోనరావుపేట మండలం కొలనూర్ ప్రాంతంలో ఉన్న రైస్మిల్లులను సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేపట్టగా ప్రభుత్వానికి బకాయి పడ్డ సీఎంఆర్ బియ్యం ఇవ్వకుండా బకాయిపడ్డ డబ్బులు చెల్లించకుండా మిల్లులో ఉండాల్సిన ధాన్యం లేకపోవడంతో లక్ష్మిగణపతి రైస్మిల్, ఆనఫి రైస్ మిల్లులపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించారు.

పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

విధిగా ప్రోటోకాల్ పాటించాలి...కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



2లో

పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

అభివృద్ధి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలి

నాణ్యతతో కూడిన పనులకే ప్రాధాన్యం ఇవ్వాలి

కేటాయించిన సమయంలోనే పనులు పూర్తి చేయాలి

అధికారులు సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

8లో



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



2లో

గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు హైదరాబాద్ తొలి ప్రాధాన్యం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జేఎల్ఎల్ కొత్త జీసీసీ కేంద్రంతో 1,600 మందికి ఉపాధి అవకాశాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రపంచవ్యాప్తంగా ఐటీ, సాంకేతిక రంగాల జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ నగరం తొలి ఎంపికగా నిలుస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ రీసెర్చ్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జేఎల్ఎల్ నూతనంగా ప్రారంభించిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.



పంద్రాగస్టు వేడుకలకు

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

విధిగా ప్రోటోకాల్ పాటించాలి...కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాం కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. స్టాల్స్, శకటాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్ , శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలతో కూడిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో తయారుచేస్తున్న ఉత్పత్తులను ప్రదర్శించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పార్కింగ్ లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశంసా పత్రాలు అందించేందుకు ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను ఎంపిక చేయాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలకు విద్యార్థులకు మీడియాకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు

హైదరాబాద్ తొలి ప్రాధాన్యం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జేఎల్ఎల్ కొత్త జీసీసీ కేంద్రంతో 1,600 మందికి ఉపాధి అవకాశాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రపంచవ్యాప్తంగా ఐటీ, సాంకేతిక రంగాల జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ నగరం తొలి ఎంపికగా నిలుస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ రీసెర్చ్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జేఎల్ఎల్ నూతనంగా ప్రారంభించిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో గత 20 నెలల స్వల్ప కాలంలోనే 150 కొత్త జీసీసీలు కొలువుదీరాయని, వీటి ద్వారా 1.5 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను సిఫారసు చేసే జేఎల్ఎల్ సంస్థ స్వయంగా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడం తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమన్నారు. నేడు సాంకేతిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆటోమేషన్ రంగాలు వేగంగా విస్తరిస్తున్నప్పటికీ జీసీసీల ప్రాముఖ్యత నిరంతరం పెరుగుతూనే ఉందన్నారు. తెలంగాణలో లభిస్తున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నిష్ణాతులైన మానవ వనరులు, పారదర్శకమైన ప్రభుత్వ ప్రోత్సాహకాల వల్లే విదేశీ సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపుతున్నాయని విశ్లేషించారు. గతంలో నగర ప్రగతికి ఔటర్ రింగ్ రోడ్ ఏ విధంగా దోహదపడిందో, రాబోయే రోజుల్లో రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులు ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. భవిష్యత్తు సాంకేతిక అవసరాలకు తగినట్లుగా ఏఐ, డీప్‌టెక్, అధునాతన రంగాల్లో యువతకు శిక్షణ ఇస్తూ మానవ వనరులను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. 2024 నుంచి 2026 వ్యవధిలో దేశవ్యాప్తంగా జరిగిన జీసీసీ ఆఫీస్ లీజింగ్‌లో హైదరాబాద్ 16 శాతం జాతీయ వాటాను సొంతం చేసుకుందని గుర్తుచేశారు. అలాగే హైదరాబాద్ నగరంలో జరిగిన మొత్తం కార్యాలయాల లీజింగ్ లావాదేవీలలో జీసీసీల వాటా 42 శాతంగా నమోదు కావడం గమనార్హమన్నారు. హెల్త్‌కేర్, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ రంగాలు సైతం హైదరాబాద్ వైపే మొగ్గు చూపుతున్నాయని, దీనితో ఐటీ రంగానికే పరిమితం కాకుండా ప్రపంచ స్థాయి ఆవిష్కరణల హబ్‌గా నగరం మారుతోందన్నారు.ఇప్పుడు ప్రారంభించిన జేఎల్ఎల్ జీసీసీ వల్ల వచ్చే రెండేళ్లలో దాదాపు 1,600 మందికి కొత్తగా ఉద్యోగాలు వస్తాయని మంత్రి తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, లీజ్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న జేఎల్ఎల్ కార్యాలయాలకు అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జేఎల్ఎల్ ఇండియా సీఈఓ రాధా ధీర్, హైదరాబాద్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పట్నాయక్, గ్లోబల్ సర్వీస్ సెంటర్ హెడ్ ధీరజ్ పోప్లీ, ఐటీ శాఖ సలహాదారు సాయి కృష్ణ పాల్గొన్నారు.

కోల్ బ్లాక్ కేటాయింపుతో

పెరగనున్న సింగరేణి ఉత్పత్తి సామర్థం

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎమ్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి



పెద్దపల్లి, ప్రభాతవార్త: మణుగూరు కోల్ బ్లాక్ కేటాయింపుతో సింగరేణి ఉత్పత్తి సామర్థం మరింత పెరుగుతుం దని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎమ్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి తెలి పారు. మంగళవారం ఆయన విలేకరు లకు ప్రకటన విడుదల చేశారు. మణు గూరు పికిఓసి2 డిప్‌సైడ్ బ్లాక్ వేలం ద్వారా సింగరేణికి కేటాయిం చడం శుభపరిణామమని కొనియాడారు. ఈ నిర్ణయం వల్ల మణుగూరు ప్రాంతంతో పాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, కార్మికుల ఉద్యోగ భద్రతకు తిరుగులేకుండా పోతుందన్నారు. బిఎమ్ఎస్ జాతీయ కోల్ సెక్టార్ ఇన్చార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి చొరవతో కార్మికుల నిరంతర ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లామని, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి అనేక సార్లు వినతులు అందించామని గుర్తుచేశారు. సింగరేణి విస్తరణకు పెద్దపీట వేస్తూ కోల్ బ్లాక్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు పరిధిలో 180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున వరుసగా 25 ఏళ్ల పాటు బొగ్గు తవ్వకాలు జరపవచ్చని చెప్పారు. అత్యత్తమ జి8 రకానికి చెందిన బొగ్గు లభించడం వల్ల సంస్థకు రూ. 43 వేల కోట్లకు పైగా రాబడి దక్కుతుందని, ప్రభుత్వం కూడా రాయల్టీల ద్వారా ప్రయోజనం పొందుతుం దన్నారు. సింగరేణి భవిష్యత్తు పరిరక్షణలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల విద్యుత్ ఉత్పత్తి మెరుగుపడటమే కాక స్థానిక యువతకు ఉపాధి మార్గాలు లభిస్తాయని వెల్లడించారు.

రేపు రెండు గంటల పాటు

విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలో లైన్ నిర్వహణ పనుల కారణంగా 2026 ఆగస్టు 7 (శుక్రవారం) ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.గోవింద్‌పల్లి, వెంకటాద్రినగర్, గౌతమ పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



బియ్యం బుక్కెస్తున్నారు..!

సీఎంఆర్ ఇవ్వడంలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం

జిల్లాలో పేరుకుపోయిన భారీగా బకాయిలు

కేసులు నమోదు చేస్తున్న సివిల్ సప్లై అధికారులు

దాదాపు రూ.90కోట్ల వరకు బకాయిలు

లక్ష్మీగణపతి, అన్నఫి మిల్లులపై కేసు నమోదు

కోనరావుపేట రూరల్ ప్రభాతవార్త: జిల్లాలో రైతుల నుంచి సేకరించిన వరిధాన్యాన్ని మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి పంపిచాల్సిన కష్టమ్స్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ప్రక్రియలో రైస్ మిల్లర్లు మాయజాలం చేస్తున్నారు. రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కోట్ల రూపాయల విలువ గల బియ్యాన్ని ఇవ్వకుండా కొందరు మిల్లు యజమానులు తప్పించు తిరుగుతున్నారు. నాలుగు రోజుల క్రితం కోనరావుపేట మండలం కొలనూర్ ప్రాంతంలో ఉన్న రైస్మిల్లులను సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేపట్టగా ప్రభుత్వానికి బకాయి పడ్డ సీఎంఆర్ బియ్యం ఇవ్వకుండా బకాయిపడ్డ డబ్బులు చెల్లించకుండా మిల్లులో ఉండాల్సిన ధాన్యం లేకపోవడంతో లక్ష్మిగణపతి రైస్మిల్, ఆనఫి రైస్ మిల్లులపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించారు. మండలంలో మిల్లుల హబ్‌గా మారి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ బకాయిలు చెల్లించకుండా మిల్లు యజమానులు కొంతకాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రూ.కోట్లల్లో బకాయిలు ఉంటూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం అందించకుండా కొందరు తప్పించుకోని తిరుగుతుండగా మరికొందరు మిల్లులను మూసివేశారు. జిల్లాలో దాదాపు 40వరకు ఫిఫల్ట్ గా రైస్ మిల్లులు ఉన్నాయని, దాదాపు రూ90కోట్ల మేరకు ప్రభుత్వానికి బకాయిలు ఉన్నట్లు సమాచారం. మిల్లర్లపై ఎప్పటికప్పుడు సివిల్ సప్లై అధికారులు, విజిలెన్స్ అధికారులు దాడులు చేసి బకాయిలు రికవరీ చేయాల్సి ఉండగా అడదడప తనిఖీలు చేయడంతో కోట్లల్లో ప్రభుత్వానికి బకాయిలు పడ్డారు. జిల్లాలో ఉన్న 40 రైస్మిల్లులకు పైగా డిఫాల్ట్ ఉండగా దాదాపు రూ.90 కోట్లకు పైగా డిఫాల్ట్ మిల్లుల నుంచి డబ్బులు చెల్లించాల్సి ఉన్న మిల్లర్లపై చర్యలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవల మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించినా పట్టించుకున్న పాపాన పోలేదు. 202526లో ఖరీఫ్లో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా,ఇందుకు సంబంధించిన బియ్యం 1.12లక్షల మెట్రిక్ టన్నులు ప్రభుత్వానికి మిల్లర్లు అప్పగించాల్సి ఉన్నప్పటికి ముందుకు రావడం లేదు. యాసంగిలో 3.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, సీఎంఆర్ కింద 1.82 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పాటు గతంలో డిఫాల్ట్ గా మారిన మిల్లర్ల నుంచి దాదాపు రూ.90కోట్ల విలువైన బియ్యం రావాల్సి ఉన్న ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. అలాగే ఇటీవల మండలంలో 13 లారీలు మాయం కాగా మర్తనపేట గ్రామానికి చెందిన ఓ మిల్లు నుండి మిట్ట మధ్యాహ్నం అక్రమంగా వడ్లను లారీలో తరలించి చంద్రంపేటలో పట్టుబడ్డారు. ఇదంతా అక్రమంగా జరుగుతుందని తెలిసి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, నామమాత్రంగా రూ.50వేల జరిమానాతో సరిపెట్టారు. ఇలా ఇన్ని అక్రమాలు జరుగుతున్న చిన్న చిన్న జరిమానాలను విధిస్తూ చేతులుదులుపుకుంటున్నారు. ఇలా మిల్లర్లు అనేక కొర్రీలు పెడుతూ అధికారులనే మాయచేస్తూ తప్పించు కుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ధాన్యం తో మిల్లర్లు అక్రమంగా దందా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం, రాజకీయ పలుకుబడి ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా డిపాజిటర్లుగా ఉన్నవారి నుండి బియ్యం సేకరించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

విధిగా ప్రోటోకాల్ పాటించాలి...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాం కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.స్టాల్స్, శకటాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్ , శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలతో కూడిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో తయారుచేస్తున్న ఉత్పత్తులను ప్రదర్శించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు.ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పార్కింగ్ లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశంసా పత్రాలు అందించేందుకు ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను ఎంపిక చేయాలని సూచించారు.వేడుకలకు హాజరయ్యే అతిథులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలకు విద్యార్థులకు మీడియాకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



నగరమంతా నాకాబందీ తనిఖీలలో 256 కేసులు నమోదు

అడిషనల్ డీసీపీ వెంకటరమణ.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కమిషనరేట్ పోలీసులు బుధవారం రాత్రి నాఖబంది నిర్వహించారు. నేరాల నియంత్రణ , ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కమిషనరేట్ పరిధిలోని టౌన్, రూరల్ సబ్ డివిజన్లలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రధాన కూడళ్లు, బస్ స్టాండ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు , సరిహద్దు పాయింట్ల వద్ద ప్రత్యేక చెక్ పాయింట్లు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టి మొత్తం 256 ఇచలాన్ కేసులు నమోదు చేశారు. స్పాట్ చలాన్ల ద్వారా 78,930 జరిమాన విధించారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో కొనసాగిన తనిఖీల్లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తూనే వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి క్రమశిక్షణతో వాహనాలు నడపాలని అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, నంబర్ ప్లేట్లు సరిగా లేకపోయినా, పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.



ప్రభుత్వ విధానాలతో పేదలకు ఇసుక కష్టాలు

-- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రభుత్వ విధానాలతో పేదలు ఇసుక కష్టాలు పడుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న పేదలకు ప్రభుత్వ ఇసుక విధానం తీవ్ర భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వీణవంకలో ఇసుక రీచ్‌లు ఉన్నప్పటికీ ఆన్‌లైన్ యాప్ త్వరగా బంద్ కావడం వల్ల ప్రభుత్వ ధరకు ఇసుక అందడం లేదని మండిపడ్డారు. రూ. 2,000 కు లభించాల్సిన ఇసుకను పేద ప్రజలు బహిరంగ మార్కెట్‌లో రూ. 8,000 పెట్టి కొనాల్సి వస్తోందని, దీంతో ఇండ్ల నిర్మాణ ఖర్చులు పెరిగి అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కొందరైతే ఇసుక దొరకక నిర్మాణాలను సగం లోనే నిలిపివేశారని పేర్కొన్నారు. ఆర్డీఓ జల కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, ఈ ఇసుక కొరత విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో నియోజకవర్గంలోని పలు ఇతర కీలక సమస్యలపై కూడా ఎమ్మెల్యే చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు పెరిగాయని, గతంలో ఇచ్చే 24 గంటల కరెంటును కాదని రైతులకు ఇప్పుడు 12 గంటలు మాత్రమే ఇస్తున్నారని, గృహ విద్యుత్‌కు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోందని విమర్శించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటిని ఎత్తిపోసి తాగు, సాగునీటి కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. లోటు వర్షపాతం వల్ల వరి సాగు తగ్గినా, రైతులకు సరిపడా యూరియా, డిఏపి ఎరువులను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే సామాజిక పింఛన్ల నిబంధనల్లో వయోపరిమితి (70 ఏళ్లు), వితంతు పింఛన్లలో 40 ఏళ్ల పరిమితి సరికాదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ వర్తింపజేయాలని కోరారు. మిషన్ భగీరథ నీరు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని, చెల్పూర్ ప్రభుత్వ బడిలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని సూచించారు. గ్రామ సమస్యలపై సర్పంచులు వంతడుపుల కస్తూరి, పోల్సాని రామారావు తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు ఎమ్మెల్యే అధికారులతో సమాధానాలు చెప్పించారు. ఈ సమస్యలన్నింటినీ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీఓ జల కుమారి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, తహశీల్దార్ జక్కని నరేందర్ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శిశువుకు తల్లిపాల కన్నా మించిన ప్రయోజనకరమైనవి ఏమి లేవన్నారు. తప్పనిసరిగా పుట్టిన శిశువుకు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. శిశువుల పట్ల ఆరోగ్య స్పర్శ ప్రాముఖ్యతను, తల్లిబిడ్డల మధ్య ప్రేమ, అనుబంధం, శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల గురించి వివరించారు. హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ మాట్లాడుతూ... ముర్రుపాలు శిశువు ఎదగడానికి ఎంతో ప్రయోజనకారి అని, వాటిని పిల్లలకి అందించడంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. శిశువుకు మొదటి 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బస్తీ దవఖాన డాక్టర్ జరీనా, సిహెచ్ఓ సదానందం, ఏసిడిపిఓ ప్రవళిక, సూపర్‌వైజర్ రమ్య రెడ్డి, సౌభాగ్య, మహేందర్, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కె. సత్తయ్య, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

జిల్లా కోర్టులో జయశంకర్ జయంతి వేడుకలు

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలు



కరీంనగర్ జిల్లాకోర్టులో గురువారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం స్వీట్ల పంపిణి చేసి, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం ఆయన కృషిని పలువురు న్యాయవాదులు కొనియాడారు...

జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో సత్తా చాటిన పారమిత విద్యార్థులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

నగరంలోని పారమిత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చాటి ముగ్గురు బంగారు, ఐదు రజిత, ఒక కాంస్య పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారనీ స్కూల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు...కరీంనగర్ ప్రాంతీయ క్రీడా



పాఠశాలలో జరిగిన పోటీల్లో వి. సిరిచందన, గాలి శ్రేయాన్షి, ఇల్లందుల అయాన్ బంగారు పతకాలు కైవసం చేసుకున్నారనీ తెలిపారు. అఉమ్మే హని, ఆయేషా పర్వీణ్, శనిగరపు తేజవర్ధన్, ఆరోహి గోనె, విలాస్ కస్తూరి రజిత పతకాలు, తన్విశ్రీ కాంస్య పతకం సాధించారు. హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆగస్టు 7, 8న జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, కవిత ప్రసాద్ తెలిపారు. విజేతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

మున్సిపల్ కార్మికుల సేవలు ప్రశంసనీయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో రిటైర్డ్ ఉద్యోగి ప్రతాప సుధాకర్ – సరోజ దంపతులు పదవీ విరమణ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలకు ఉపయోగపడే మున్సిపల్ కార్మికులను సన్మానించాలని ఆలోచన రావడం ప్రతాప సుధాకర్ – సరోజల గొప్పతనం అని అన్నారు. శ్రమ విలువను తెలుసుకున్న ఆ దంపతులు ప్రశంసనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్లు సొల్లు సునీత తాళ్లపల్లి రమేష్ గౌడ్, ప్రతాప మంజుల, ప్రతాప తార, కో ఆప్షన్ సభ్యురాలు ఆలేటి సుశీల, నాయకులు ప్రతాప తిరుమల్ రెడ్డి, ప్రతాపకృష్ణ, యు. రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సనాతన భారత చరిత్ర సారమే పురాణాలుబ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ

కోరుట్ల, ప్రభాతవార్త :

సనాతన భారతీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రక సాక్షాల సారమే మన ఖిఅష్టాదశ మహా పురాణాలఖిని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం 6వ రోజు కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వరశర్మ ప్రవచనం చేస్తూ గడిచిన యుగాలలో వేలాది సంవత్సరాల కాల గమనంలో ఎన్నో తరాలు గడిచి పోయాయన్నారు. గడిచిన చరిత్ర నుండి భవిష్యత్తులో ముందు తరాలకు అవసరమైన సనాతన ధార్మిక విషయాలనే వ్యాస భగవానుల వారు ఖిఅష్టాదశ మహా పురాణాలుఖిగా విభజించి మనకు అందించారన్నారు. వీటిలో ఏ



ఒక్క పురాణం మనం చదివినా, విన్నా మన సనాతన ధార్మిక వైభవం మనకు అర్థం అవుతుందన్నారు. వ్యాస భగవానులు మన జాతికి అందించిన అద్భుత వరమే ఖిఅష్టాదశ మహా పురాణాలఖిని మహేశ్వరశర్మ వివరించారు. మొదట సనాతన ధర్మ ప్రచార సమితి శాశ్వత సభ్యులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంద్ర దిలీప్ఖిరావు, విశ్రాంత మండల విద్యాధికారి రుద్ర మాణిక్యం దంపతులు గురు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్, పురాణ కమిటీ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ పడిగెల పవన్, నిర్వాహకులు రాచమడుగు శ్రీనివాసరావు, చౌదరి సూర్యకాంత్, ఎల్మి బుచ్చన్న, మంచాల రాజలింగం, చౌడారపు శ్రీనివాస్. ఎనుగందుల రాజేంద్రప్రసాద్, చక్కరి వెంకటేశ్వర్లు, రుద్ర సుధాకర్, గొడ్డుబర్ల చంద్రశేఖర్, గుండేటి భృగు మహర్షి, ఓసారి చిన్నరాజన్న, చౌదరి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోటల్లో మొదలైన దిగుబడి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలో ఆయిల్ పామ్ గెలల కొనుగోలు జరుగుతున్న కేంద్రాన్ని ఉద్యాన విస్తీరణ అధికారి అన్వేష్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల మండలంలో 2022 23 ఆర్థిక సంవత్సరంలో మొదటి సారిగా ఆయిల్ పామ్ తోటలను నాటడం జరిగిందని, మొదటి సంవత్సరం లో తోటలను నాటిన రైతుల తోటల్లో గెలల దిగుబడి ప్రారంభం అయ్యింది, మొదట్లో ఆయిల్ పామ్ తోటలు నాటే అప్పుడు రైతులకు అనేక సందేహాలు ఉండేవని, కానీ గెలల దిగుబడి ప్రారంభమై ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కంపెనీ కొనుగోలు చేయడం, ఎటువంటి మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుండడంతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. కొత్తగా ఆయిల్ పామ్ పెట్టాలనుకొనే రైతులు దిగుబడులు ప్రారంభమైన రైతుల తోటలను సందర్శించి మీ యొక్క దరఖాస్తులు ఇవ్వవలసిందిగా కోరారు. హియా ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణ, రైతులు అడువల మల్లేశం, చంద రమేష్ పాల్గొన్నారు,

ప్రజా సమస్యలు పట్టింపు లేని పాలకుల పైన పోరాటం కొనసాగిస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయని పాలకుల పైన పోరాటం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం తెలిపారు. సిపిఐ జాతీయ పిలుపుమేరకు గురువారం రోజున కోరుట్ల డివిజన్ కేంద్రంలో సిపిఐ ప్రచార జాత కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు ఇచ్చిన హామీలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు ఇరుగురాల భూమేశ్వర్, ఎత్తండి భూమయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సుతారి రాములు, ఎండి ముఖం, ఎం ఎం రాధ, మునుగోరి హనుమంతు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామిల్ల రాంబాబు, శ్రీ గాధ దేవదాస్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకుడు చిట్యాల లక్షి ్మరాజం, పిట్టల నారాయణ, సిపిఐ నేతలు అందే వంశీకృష్ణ, ఎండి సమీర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో సెప్టెంబర్ 1న ధర్నా

భీమారం, ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 1న రాష్ట్ర రాజధానిలో 51 వేల మంది ఉపాధ్యాయులతో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు పీఆర్టీయూటీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు బోయినిపల్లి ఆనంద్ రావు తెలిపారు.గురువారం భీమారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను నిరక్ష ్యం చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడిందని, దాని ఫలితాన్ని అనుభవించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా పీఆర్సీ ప్రకటించకపోవడం విచారకరమని విమర్శించారు. 51 శాతం ఫిట్మెంట్తో కూడిన పీఆర్సీ, సీపీఎస్ రద్దు, సర్వీస్ రూల్స్ అమలు, మహిళా ఉపాధ్యాయులకు 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయడం, జాబ్ చార్ట్ అమలు వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 1న భారీ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉద్యమానికి ఉపాధ్యాయులంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ధర్నా అనంతరం కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే అదే రోజు సాయంత్రం పోరాట యోధుడు, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కార్యదర్శులు రాజేందర్ రావు, శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ సాయిరామ ఆలయ హుండీ లెక్కింపు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ సాయిరామ ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 1లక్ష 38 వేల 640 ఆదాయంగా సమకూరినట్లు దేవస్థాన కార్యనిర్వాహాధికారి కే. కాంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం. రాజమోళి, దేవస్థాన మాజీ చైర్మన్, ధర్మకర్తలు, భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు



కోరుట్ల వార్త



ఘనంగా జయశంకర్ 92వ జయంతి వేడుకలు

కథలాపూర్ (ప్రభాతవార్త,)



తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 92వ జయంతి వేడుకలను కథలాపూర్ రైతు వేదికలో గురువారం ఏవో యోగిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్,ఏవో యోగిత మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన వ్యక్తి అని.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు, కథలాపూర్ తో పాటు పలు గ్రామపంచాయతీలో ప్రొఫెసర్ జయశంకర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆయా కార్యక్రమాల్లో నాయకులు చింతకుంట సర్పంచ్ మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య, గంగం గంగారెడ్డి లతోపాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దమ్మనపేట గ్రామం ఆదర్శం

మేడిపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దమ్మనపేట గ్రామం ఆదర్శంగా నిలిచింది. గ్రామ సర్పంచ్ తొగరి రాజమణి-లక్షి ్మపతి నాయకత్వంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు సమిష్టిగా కృషి చేసి "ప్రైవేట్ పాఠశాలలు వద్దు – ప్రభుత్వ పాఠశాల ముద్దు" అనే నినాదాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చారు.గ్రామంలోకి ప్రైవేట్ పాఠశాలల బస్సులు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులను నేరుగా కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. వారి కృషి ఫలితంగా ఈ విద్యా సంవత్సరంలో 100 మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం విశేషంగా నిలిచింది.దమ్మనపేట గ్రామంలో చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము గ్రామ సర్పంచ్ తొగరి రాజమణి భర్త, వార్డు సభ్యుడు లక్షి ్మపతిని ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ వసంత తిరుమల, మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ లు జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన పోరాటం, అందించిన సిద్ధాంతాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయన దిక్సూచిగా నిలిచారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, డిప్యూటీ డిఈ, టిపిఓ, ఆర్ఓ, జేఏవో, ఎస్సై ,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి, తెలుగు, చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య మాట్లాడుతూ తెలంగాణ సమాజం ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అంకితభావంతో పోరాడిన



మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను నెరవేర్చడంలో తెలంగాణ సమాజం ముందుండాలని పిలుపునిచ్చారు. తెలుగు అధ్యాపకులు రామకృష్ణ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పి, మేధావులు, నాయకులు, ప్రజలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి వ్యూహాత్మకంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. ఆయన జీవితం తెలంగాణకే అంకితమైందని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ, అధ్యాపకులు ముకుందం, అమర్నాథ్, ఫర్జానా, రజిత, దుర్గం కృష్ణ, శ్రీధర్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

ఉద్యోగుల హక్కుల సాధన, సామాజిక సేవలోనూ
ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు మారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఉద్యోగుల హక్కుల సాధన, సామాజిక సేవలోనూ ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు మారం జగదీశన్న అని, మారం జగదీశన్న జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు టిఎన్‌జిఓస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ తెలిపారు. గురువారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిఎన్‌జిఓస్) రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశన్న జన్మదినాన్ని పురస్కరించుకుని టిఎన్‌జిఓ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి, పెద్దపల్లిలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎన్‌జిఓస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ అధ్యక్షత



వహించారు. ఈ సందర్భంగా టిఎన్‌జిఓస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఆయన జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులు, అవసరమైన వారికి అరటిపండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేసి జగదీశన్న జన్మదిన కేక్ కట్ చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజా, ఉద్యోగ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కొండ శ్రీధర్, జిల్లా సంఘ నాయకులు కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, వివిధ యూనిట్ల బాధ్యులు పురుషోత్తం రెడ్డి, సందీప్ రావు, భాగ్యమ్మ, రాజిరెడ్డి, రాజాప్రసాద్, రామచంద్రం, సుధాకర్ రెడ్డి, తనూరాయ్, అఖిల్, సాయి, వినయ్, వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థుల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ మండిపడ్డారు. గురువారం మంచిర్యాల జిల్లాలో చేపట్టే విద్యార్థుల ఆందోళన కార్యక్రమానికి వెళ్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్దకు చేరుకున్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్‌ను నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థులకు చెల్లించాల్సిన 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "క్రిమినల్ వేస్ట్" అని సంబోధించడం ఆయన అహంకారానికి, విద్యార్థుల పట్ల ఉన్న



తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు చేసిన పోరాటాలు, త్యాగాల పునాదులపైనే నేడు రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా విద్యార్థులను పూర్తిగా మోసం చేశాయని ఆరోపించారు. ఆనాడు విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఉద్యమాలు చేయకపోతే తెలంగాణ వచ్చేదే కాదనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులకు గుర్తుండాలన్నారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచించి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు మంజూరు చేసి విద్యార్థుల ఉన్నత చదువులకు మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్, ఉప్పు కిరణ్, శివంగారి రాజేష్, ఊషణ అన్వేష్, రాజం మహంత్ కృష్ణ, ముస్యాల సంతోష్ కుమార్, భూతగడ్డ రాజ్ కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దరుగుల రమేష్, సిందే శివసాయి, రేండ్ల వేణు, మధుకరన్, బొమ్మగోని శ్రీరామ్, హర్ష, దువ్వాసి విశాల్, దండ సతీష్, బెల్లాల వంశీ, మనోజ్, వినోద్, నరసింహ పాల్గొన్నారు.

జయశంకర్ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త:

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ బి. వనజ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనియాడారు.

ఇరిగేషన్ ఈ.ఎన్.సి. ని కలిసిన బీజేపీ నేత సంధ్యా రాణి..

. అంతర్గాం, ప్రభాత వార్త :

అంతర్గాం మండల పరిధిలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యా రాణి పోచం గురువారం హైదరాబాద్ లోని జలసౌధ లో ఇరిగేషన్ శాఖ ఈ.ఎన్.సి. వి రమేష్ బాబు ను కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రాంతం లో ని వివిధ ప్రాంతాలకు సాగు నీరు, త్రాగునీరు అందిస్తున్న కీలకమైన ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద వీదిదీపాలు లేకపోవడం తో ప్రాజెక్ట్ ప్రాంతమంతా చీకటి గా ఉంటున్నదని పేర్కొన్నారు.ప్రాజెక్ట్ కు వెళ్లే రహదారి పూర్తి చేయకపోవడంతో గుంతలు ఏర్పడి సందర్శకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు హైదరాబాద్ మెట్రో,వివిధ ప్రాంతాలకు త్రాగునీ రు అందిస్తున్న ప్రాజెక్ట్ పరిసరాలలో తాగునీటి నల్లాలు లేక సందర్శకులు అవస్థలుపడుతున్నారని ఈ ఎన్ సి కి వివరించారు. ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో ఫార్క్ ను ఏర్పాటు చేసి సందర్శకులకు సౌకర్యాలు కల్పిస్తూ పర్యాటక ప్రాంతగా అభివృద్ధి చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.ఈ ఎన్ సి ని కలిసిన వారిలో బోడకుంట సుభాష్, మేరుగు నరేష్ గౌడ్, గుండబోయిన భూమయ్య, జక్కుల పద్మ, లత, నాగరాజు, సంతోష్, తరుణ్ తదితరులు ఉన్నారు.

జలసిరి, ఇంకుడు కుంటలతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

జలసిరి కార్యక్రమం, ఇంకుడు కుంటల నిర్మాణంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని పెద్దకల్వల సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు తెలిపారు. గురువారం పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జలసిరి కార్యక్రమం, ఇంకుడు కుంటల ఏర్పాటు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) పై సమగ్రంగా చర్చించడం జరిగింది. సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ప్రతీ ఒక్కరూ ఇంకుడు కుంటల నిర్మాణం చేపట్టాలని కోరారు. నీటి వనరుల పరిరక్షణ, గ్రామ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల సూచనలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్స లక్ష్మీశంకర్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు జక్కుల రుక్మమ్మ లక్ష్మీనారాయణ, చెవుల తిరుపతి, కారింగల శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, వ్యవసాయ అధికారి (ఏఈఓ), అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

కొత్తపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ కోరారు. గురువారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ విద్యుత్ సమస్యలపై కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ)ని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న థర్డ్ వైర్ ఏర్పాటు, పొట్టి విద్యుత్ స్తంభాల మార్పు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడం, తక్కువ వోల్టేజ్, ఏబీ స్విచ్‌ల సమస్యల గురించి ఏడీఈకి సమగ్రంగా వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ వినతిపై స్పందించిన విద్యుత్ శాఖ ఏడీఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామపంచాయతీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

గజ్జి ఐలయ్యకు ఘన నివాళులు

ఓదెల,ప్రభాతవార్త:

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండలంలోని రసూల్‌పల్లి గ్రామానికి చెందిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ తండ్రి, దివంగత గజ్జి ఐలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, గజ్జి కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివంగత ఐలయ్య సేవలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న దేవస్థానం డైరెక్టర్ జంగం కొమురయ్య, మాకోటి లక్ష్మయ్య , బోయిని షరాలు, ఇందారం కాంగ్రెస్ నాయకులు పున్నం యాదవ్ తదితరులు పాల్గొని దివంగత గజ్జి ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

క్రిసెంట్ బీఎడ్ కళాశాలపై చర్యలు తీసుకోండి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

క్రిసెంట్ బీఎడ్ కళాశాలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ కోరారు. గురువారం కళాశాలలో టీచింగ్ ప్రాక్టీస్, రికార్డుల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని విమర్శిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెద్దపల్లి శాఖ నేతృత్వంలో జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ కళాశాల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. 4వ సెమిస్టర్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో 45 రోజులు టీచింగ్ ప్రాక్టీస్ చేయాల్సి ఉండగా, అసలు ప్రాక్టీస్‌కు వెళ్లకుండానే ప్రైవేట్ పాఠశాలల స్టాంపులతో నకిలీ రికార్డులు సిద్ధం చేశారని మండిపడ్డారు. శాతవాహన యూనివర్సిటీ ఆదేశాలను పక్కనబెట్టి అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలో సోషల్ మెథడాలజీ పరీక్ష నిర్వహించారన్నారు. అమర్ నగర్ యుపి ఉర్దూ పాఠశాలలో పరీక్షకు ప్రిన్సిపాల్ నిరాకరించడంతో కేవలం 5 మంది విద్యార్థులే హాజరయ్యారని వివరించారు. కళాశాల హాజరు, టీచింగ్ ప్రాక్టీస్ రికార్డులపై విచారణ జరిపి రికార్డులను స్వాధీనం చేసుకోవాలని జిల్లా విద్యాధికారిని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు.

మెట్‌పల్లి డివిజన్‌లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు

- ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో గురువారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మెట్‌పల్లి పట్టణంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమాల్లో మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్ సార్ సేవలను స్మరించుకున్నారు.

సామాజిక న్యాయ సంకల్ప సభకు బయలుదేరిన టీఆర్ఎస్ నేతలు



మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు హాజరయ్యేందుకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) నాయకులు గురువారం తెల్లవారుజామున మెట్ పల్లి నుంచి బయలుదేరారు.ఉదయం 6 గంటలకు బస్సులు, ఇతర వాహనాల్లో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు పయనమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. సభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, కోరుట్ల రాజ్, ప్రణీత్, రెండ్ల రాజన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లాపూర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి సన్మానం

- టిడిపి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్



మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గానికి పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ మనక ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల్ని వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసానీయం అన్నారు. మల్లాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కాకర మాధవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు సాగర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం

- నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్,

మేడికోవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్, మేడికోవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మాజీ సర్పంచ్ సాంబార్ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు. మెట్‌పల్లి మాజీ సర్పంచ్, కార్యక్రమ ఆర్గనైజర్ సాంబార్ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్య సమస్యలను నిరక్ష్యం చేయకుండా ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఖరీదైన వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలను పూర్తిగా ఉచితంగా అందించే ఈ శిబిరానికి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ అన్నారపు నితిన్, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ అన్వేష్ ఎండ్ల, ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణులు డాక్టర్ శ్రేయాన్స్, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ నార్ల అచ్యుత్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.శిబిరంలో జనరల్ ఫిజీషియన్ సంప్రదింపులు, గుండె సంబంధిత పరీక్షలు, షుగర్ పరీక్ష, రక్తపోటు పరీక్ష, ఈసీజీ, హిమోగ్లోబిన్ (రక్తహీనత) పరీక్ష, బరువు పరిశీలన, ఆరోగ్య-పోషకాహారంపై అవగాహన, క్యాన్సర్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు, ఎముకలు-కీళ్ల నొప్పులకు ప్రత్యేక సలహాలు అందించనున్నారు. వైద్యుల సూచన మేరకు అవసరమైన వారికి 2డీ ఎకో పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. అలాగే అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది ఆరోగ్య పరీక్షలను ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాయిదా వేస్తుంటారని, అలాంటి వారికి ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సమయానికి చికిత్స పొందే అవకాశం ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ ఈ శిబిరానికి హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి వేణుగోపాల్, బీమనాథ్ సత్యనారాయణ, జోగ జగదీశ్వర్, గజం రవి, పోతు సత్యనారాయణ, గుంటుక సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేటలో తల్లిపాల వారోత్సవాలు



మల్లాపూర్ ప్రభాతవార్త: మండలంలోని ముత్యంపేట అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినారు.ఈసందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఆమెటి శ్రీలత మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు రెండు గంటల లోపు ముర్రు పాలు పట్టడం వల్ల ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అనంతరం గ్రామ సర్పంచ్ తేలు నరేష్ చేతుల మీదుగా గర్భిణీలకు బాలింతలకు టి హెచ్ ఆర్ విని చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేలు నరేష్, పంచాయతీ సెక్రెటరీ మురళి, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, ఆశా వర్కర్లు, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

జలసిరి గ్రామ సభ పలు సమస్యలు లేవనెత్తిన గ్రామ ప్రజలు

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జలసిరి గ్రామ సభ మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ తెలంగాణలో భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిజలసిరిఖి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నామని,ప్రతి నీటి చుక్కను కాపాడుకోవడం,ఇంకుడు గుంతల నిర్మాణం,భూగర్భ జలాల పెంపు,వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం,ఇంకుడు గుంతలు: ప్రతి ఇంటి వద్ద, పాఠశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం,కమ్యూనిటీ సోక్‌పిట్స్,పంట కుంటలు, ఊట కుంటలు గురించి వివరించారు.సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి మంచినీటి బావుల మట్టూ కంచె ఏర్పాటు,నర్సరీ వద్ద దారి ఆక్రమణ,దోమల బెడద, పందుల బెడద వంటి సమస్య లు లేవనెత్తారు.వైకుంఠ రథం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,విద్యుత్ ఏ.ఈ వినీత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, జీ.పి.ఓ జల,సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి,వార్డు సభ్యులు ఏనుగు లక్ష్మి,కొంపెల్లి రాకేష్, ముత్యాల గంగా రాజం, అరికుప్పల రాజు,మహమ్మద్ షబ్బీర్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యురాళ్ళు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏసిబికి చిక్కిన జిపివో

- రూ.5వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబి అధికారులు
- పట్టా పాస్ బుక్‌లో తండ్రి పేరు సవరణకు రూ.5 వేలు డిమాండ్
- ఏసీబి డీఎస్పీ మహేందర్ రెడ్డి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



పట్టాదార్ పాస్ పుస్తకంలో తప్పుగా నమోదైన తండ్రి పేరు సరిచేసేందుకు రూ.5 వేలు లంచం డిమాండ్ చేసిన గ్రామ పరిపాలన అధికారి మాతె రాజేష్(జీపీఓ) ఏసీబీకి చిక్కాడు. వివరాల్లోకి వెలితే..కరీంనగర్ ఏసీబి డీఎస్పీ మహేందర్ రెడ్డి, బాధితుడు మల్లేష్ ల కథనం ప్రకారం..జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో పనిచేస్తున్న గ్రామ పాలన అధికారి (జీపీఓ) రాజేష్,అదే గ్రామానికి చెందిన గుజ్జకర్ల మల్లేష్ అనే రైతు నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటుండగా ఆత్మకూర్ జిపివో కార్యాలయంలో గురువారం పట్టుబడ్డట్లు పేర్కొన్నాడు.మల్లేష్ అనే రైతు తన తండ్రి గుజ్జకర్ల నడ్పి మల్లయ్య నుండి రెండు ఎకరాలు కొనుగోలు చేసి తహసీల్దార్ కార్యాలయంలో పట్టా రిజిస్ట్రేషన్ చేసుకోగా..పట్టాదార్ పుస్తకంలో గుజ్జకర్ల మల్లేష్ తండ్రి.గుజ్జకర్ల మల్లేష్ అని తప్పుగా రావడంతో పేరు సవరణకు మీసేవ లో దరఖాస్తు చేసి తహసీల్దార్ కార్యాలయంలో అందచేశాడు.మల్లేష్ దరఖాస్తు విచారణ నిమిత్తం జిపివో రాజేష్ వద్దకు రాగ..తప్పుగా నమోదైన తండ్రి పేరును సరిచేసి ఇవ్వాలంటే రూ. 5వేలు ఇవ్వాలని కోరినట్లు బాధితుడు తెలిపాడు.దీంతో బాధితుడు మల్లేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా..ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి నేత్రుత్వంలో,ఇన్స్పెక్టర్ లు ప్రేమ్ కుమార్,తిరుపతి,సిబ్బంది గత రెండు రోజులుగా పక్కా ప్రణాళికతో.. నిర్ణీత ప్రదేశంలో రాజేష్ రూ.5 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండేడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.ఈఘటనపై కేసు నమోదు చేసి,ఏసీబి కోర్టు కరీంనగర్ లో హాజరు పరచి,కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపారు.కాగా ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినా, స్వీకరించినా వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు.



సిరిసిల్ల వార్త

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి:

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం కీర్తిశేషులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారని, అన్ని వర్గాల ప్రజలను, మేధావులను ఒక తాటిపైకి తెచ్చిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ వెన్నంటి ఉంటూ, ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన సేవలకు గుర్తింపుగానే రాష్ట్ర ప్రభుత్వం



జయశంకర్ జిల్లాకు, అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టి గౌరవించుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి ఖాదిర్ ఫాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ, తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో చైతన్యంగా మలచడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు శిశువు ఆరోగ్యానికి వరం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



ముర్రుపాలు శిశువు ఆరోగ్యానికి వరం లాంటిదని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అన్నారు . గురువారం పట్టణంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మ రాజ్యం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అన్నారు.తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి ఆహారం అందులో భాగంగా పుట్టిన వెంటనే తల్లి ఇచ్చే ముర్రు పాలు శిశువు ఆరోగ్యాన్ని కాపాడటంలో, రోగనిరోధక శక్తిని పెంచటంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించే అమృతం అన్నారు. మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే శిశువుకు ఇవ్వాలని అనంతరం తగిన పౌష్టికాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం శిశువు ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతాయి అన్నారు . మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం,చిన్న పిల్లలకు అన్నప్రాస కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ , దార్నం అరుణ లక్ష్మీనారాయణ, బత్తుల రమేష్ , సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలి

రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: జిల్లాలో నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలని, డ్రిప్ సౌకర్యం కల్పించడం, మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రియునిక్ కంపెనీ, డ్రిప్ కంపెనీల ప్రతినిధులతో ఆయిల్ పామ్ సాగు పురోగతి, లక్ష్యాన్ని చేరుకోవడంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాకు ఆయిల్ పామ్ మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం సకాలంలో అందేలా ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రిప్ ఏర్పాటు, మొక్కల సరఫరా ప్రక్రియల్లో జాప్యం లేకుండా సంబంధిత కంపెనీ ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి ఆర్ శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి అష్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

ఏబీ నగర్ యూపీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ:

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని ఏబీ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జి. ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వైద్య సేవలు, రికార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వల్లంపట్ల,రేపాక,ర హీంఖాన్‌పేట,తదితర గ్రామాల్లో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ చంద్రకళ మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన బిడ్డకు అత్యంత బలవర్ధకమైన,సంపూర్ణ పోషకాహారమని తెలిపారు.పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం ద్వారా శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచులు నేరెళ్ల విజయ్,కాత మల్లేశం మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని,తొలి ఆరు నెలలు తల్లిపాలే ఉత్తమ ఆహారమని సూచించారు.అనంతరం గర్భిణీలు,బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చిత్రరేఖ,దొడ్ల రేఖ,స్వప్న, ఐలవ్వ,హంసలీల,జయ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఆరోగ్య సిబ్బంది కొండి కొప్పుల సుమలత,నవనీత,స్వరూప,పద్మ, కార్యదర్శి ప్రవీణ్,ఆశా కార్యకర్తలు రేణుక,రజిత,శ్యామల,గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.





ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ 92 వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి టి ఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో కల్పన, కానిస్టేబుల్ సౌమ్య,రమ్య ప్రశాంత్, ప్రమీల, హోమ్ గార్డ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు .

జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పూల మాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం,స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ మొగిలి, ఆర్.ఐ లు సురేష్,రమేష్, ఏ. ఓ,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, కార్యాలయ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు17వ బెటాలియంలో జయంతి వేడుకలు .....తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా 17వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు . గురువారం జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి కమాండెంట్ పి.జె.పి.సి ఛటర్జీ పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో బెటాలియం అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల్ రామ్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గ్యారేజ్ కార్యదర్శి సంతోష్, మహిళా కార్యదర్శి కవిత ,డిపో చైర్మన్ ఎం శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ప్రకాష్ , సహకార్యదర్శి బాలరాజు , శ్రీనివాస్ , ప్రవీణ్ , కేపతి మురళీధర్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ థామస్ రెడ్డి , రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి, ఎంపీ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిపి సింగ్ , ఏవీఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలి

నాణ్యతతో కూడిన పనులకే ప్రాధాన్యం ఇవ్వాలి

పనుల్లో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు కేటాయించిన సమయంలోనే పనులు పూర్తి చేయాలి

అధికారులు సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్



బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనాలు, విలేజ్ ఆర్గనైజేషన్ (వి ఓ) భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కిచెన్ షెడ్స్, పాఠశాల మరుగుదొడ్లు, పాఠశాల భవనాలతో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పి పి టి) ద్వారా కలెక్టర్‌కు వివరించారు. సమీక్ష సందర్భంగా ప్రతి శాఖ పరిధిలో చేపట్టిన నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల అమలులో ఎలాంటి నిరక్ష్యానికి తావు లేకుండా నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని నిర్మాణ పనులను నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలలో ఘనంగా 'హరితోదయం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..



పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవనంపై విద్యార్థుల్లో అవగాహన పెంచే లక్ష్యంతో శ్రీ చైతన్య పాఠశాలలో 'హరితోదయం ఎ మిషన్ ఫర్ ది గ్రీన్ ప్లానెట్' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ఉద్యమం ద్వారా పాఠశాల విద్యార్థులకు ప్రకృతి పట్ల ప్రేమను, బాధ్యతను పెంపొందించే ప్రయత్నం చేశారు. పాఠశాల యాజమాన్యం ప్రారంభోపన్యాసంతో ఈ కార్యక్రమం ఘనంగా మొదలైంది. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాఠశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూహరితోదయం అనేది కేవలం ఒక రోజు చేసే కార్యక్రమం కాదు, ఇది భావి తరాల కోసం మనం తీసుకున్న నిరంతర బాధ్యత. ప్రతి విద్యార్థి పర్యావరణ రక్షకుడిగా మారాలన్నదే మా ఆకాంక్ష."అని అన్నారు. 41 వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి పచ్చదనం పరిశుభ్రత గురించి వివరించి చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగిత్యాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

జగిత్యాల టౌన్,ప్ర వార్త..

ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులలో ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి కీలక అడుగులు వేస్తోంది.ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రథమ సంవత్సర విద్యార్థులకు సిలబస్‌లో మార్పులు చేస్తూ,20 మార్కులకు గాను ప్రాక్టికల్స్‌ను ప్రవేశపెట్టారు.మారుతున్న సిలబస్‌కు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నారు.ఇందులో భాగంగా ఇప్పటికే హైదరాబాద్‌లోని ఇంటర్మీడియట్ బోర్డులో శిక్షణ పొందిన ప్రిన్సిపల్స్,సీనియర్ అధ్యాపకులు ఇప్పుడు జిల్లా స్థాయి లెక్చరర్లకు శిక్షణ అందిస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.కే.ఎన్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ కళాశాలల లెక్చరర్ల కోసం రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను గురువారం ప్రారంభించారు.మొదటి విడతగా ఫిజిక్స్, బాటనీ,జువాలజీ,పౌరశాస్త్ర విభాగాలకు చెందిన లెక్చరర్లకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్ తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం రెండు రోజుల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిధిలోని 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన 68 మంది అధ్యాపకులతో పాటు,మాస్టర్ ట్రెయినర్లుగా వ్యవహరిస్తున్న 8 మంది

లయన్స్ క్లబ్, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..



జగిత్యాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాల సహకారంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ భాస్కర్ మాడేకర్ నేతృత్వంలోని వైద్య బృందం 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 52 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించగా,వారిని లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ద్వారా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండెటీ గంగాధర్, కార్యదర్శి అడువల జ్యోతి,ట్రెజరర్ పోతు గణేష్, చిదుర సురేష్,తాటిపాముల వినోద్ కుమార్, వడ్లగట్ట శంకర్,శ్రీరాముల సుదర్శన్,లయన్స్ క్లబ్ సభ్యులు మనపూరి శ్రీనివాస్, చిలుక రాజన్న, చిలివేరి రాజ్ కుమార్,సామల శ్రీహరి,అనుమల్ల విలాస్,బత్తుల ప్రదీప్,ధోపాటి దేవదాస్,బుర్ర కిరణ్ తో పాటు పద్మశాలి సేవా సంఘం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజెన్స్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరెట్ సమీపంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 10 మంది నిరుపేద వృద్ధులకు గొడుగులు, పాదరక్షలు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పి. అశోక్ రావ్,ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందము, ఎం. డి. ఎక్ బా ల్, సయ్యద్ యూసుఫ్, బి. రాజేశ్వర్, సింగం బాస్కర్, మానాల కిషన్, కరుణ, విజయలక్షి మ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

ఈహెచ్ఎస్ ఉద్యోగులు, పెన్షనర్లకు అధునాతన కంటి వైద్యం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..



జగిత్యాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంప్లాయ్‌మెంట్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) కింద జగిత్యాల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కంటి సంబంధిత సమస్యలకు అధునాతన పరికరాలతో చికిత్స, శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో నేత్ర వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డా. ఎం.డి. ముదస్సిర్ ఉద్దీన్, ఎం ఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ముత్యపు కంటి శస్త్రచికిత్సలను ఆధునిక 2.8 ఎంఎం మైక్రో విధానంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. స్విట్జర్లాండ్ ఫాకో మెషీన్, జర్మనీ మైక్రోస్కోప్ వంటి అధునాతన పరికరాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ అనంతరం తక్కువ సమయంలోనే డిశ్చార్జి చేసే సదుపాయం ఉందని, హార్ట్, షుగర్ సమస్యలు ఉన్న రోగులకు కూడా సురక్షి తంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోగులకు ఏసీ గదులు, అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈహెచ్ఎస్ ఉద్యోగులు, పెన్షనర్లు ఈ ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులు కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి: కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ప్రజా చైతన్యానికి మార్గదర్శిగా నిలిచిన ప్రొఫెసర్ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి భావజాల పునాది వేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు జరిగిన ప్రాంతీయ అసమానతలను శాస్త్రీయ ఆధారాలు, గణాంకాలతో దేశానికి వివరించి ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను చాటిచెప్పిన గొప్ప మేధావి అని అన్నారు.విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా, పరిపాలనా నిపుణుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా విద్యారంగానికి విశేష సేవలందించారని తెలిపారు.ప్రత్యేక రాష్ట్రం సాధించడమే కాకుండా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి, మహిళల సాధికారతతో కూడిన సమగ్ర తెలంగాణ నిర్మాణమే జయశంకర్ ఆశయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన నిరాడంబర జీవనం, నిస్వార్థ సేవ, ప్రజల పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడమే నిజమైన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్‌తో పాటు జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.



జయశంకర్ పోరాటం చిరస్మరణీయం....

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన పోరాటం చిరస్మరణీయం అని, ఆయన ఆశయాలు, అందించిన స్ఫూర్తి నేటి తరాలకు



ఆదర్శమని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం కార్యవర్గ సమావేశం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పద్మానగర్‌లోని సంఘ భవనంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్ నూతన కార్యవర్గ మొదటి సమావేశం సంఘం చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అధ్యక్షతన, గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ఫంక్షనల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. లింగారెడ్డి నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వినోద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేందర్ రెడ్డిలు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బాషవేణి మల్లేశం మాట్లాడుతూ పాలకవర్గం పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా కీలక తీర్మానాలను ఆమోదించిందన్నారు. సంఘం అకౌంటు నిర్వహణ బాధ్యతలను అధ్యక్షుడికి అప్పగించాలని, ఆర్థిక లావాదేవీల సౌలభ్యం కోసం సెంట్రీ అకౌంట్ నుండి సేవింగ్స్ అకౌంట్‌కు మార్పు చేయాలని నిర్ణయించారని పేర్కొన్నారు. జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు అగిత రవీందర్ , కాల్వ సురేష్ యాదవ్, చౌటపల్లి రంజిత్ యాదవ్, జిల్లేల్ల పరుశరాములు యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, దాడి సదయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మాతా శిశు ఆసుపత్రిలో పండ్లు పంపిణీ....

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

మాతా శిశు ఆరోగ్య సురక్షతోనే రేపటి ఆరోగ్యకరమైన భారత్ నిర్మించబడుతుందని సీనియర్ లయన్ వడుకాపురం జగదీశ్వరా చారి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో,గురువారం కరీంనగర్ ప్రభుత్వ మాతా శిశు



ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వపు రీజినల్ చైర్‌పర్సన్, దాత వడుకాపురం జగదీశ్వరా చారి మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు అమృతాహారమైన తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. నవజాత శిశువుల ఆరోగ్యంతో పాటు తల్లి ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. ఆసుపత్రిలో ప్రసవం అయిన వందకు పైగా తల్లులకు పండ్లు, ఉడకబెట్టిన గుడ్లు వితరణ చేసి, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఆసుపత్రిలో వైద్యులు, నర్సింగ్ కేర్ సేవలు బాగున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాజు, బుర్ర మధుసూదన్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, మహేందర్, కార్యదర్శి ఎన్. వేణుగోపాల్, ఆసుపత్రి సిబ్బంది, నర్సులు,తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ లో గ్రీన్ కార్నివల్ వేడుకలు...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ పాఠశాలలో గ్రీన్ కార్నివల్ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. చెట్లను కాపాడడం,పెంచడం ప్రతి ఒక్కరి ప్రాథమిక విధి అని అన్నారు. సమాజంలో కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని పరిరక్షి ంచడం ప్రతి విద్యార్థి బాధ్యత అనే గొప్ప సందేశంతో ఈ సృజనాత్మక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా గ్రీన్ ఎగ్జిబిషన్, వ్యర్థాలతో అద్భుత వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్లు మరియు పర్యావరణ ప్రతిజ్ఞ వంటి విభిన్న కార్యక్రమాలను చక్కగా ప్రదర్శించారు. వివిధ అంశాలపై రూపొందించిన నమూనాలను, పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు. విద్యార్థులందరూ ఆకుపచ్చని రంగు దుస్తులలో విచ్చేసి సంబరాలకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్థలాల పరిశీలనతోనే ముగిసిన ఎంపీవో విచారణ

రికార్డుల జోలికి వెళ్లలేదని ఫిర్యాదు

దారుల ఆగ్రహం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ఆదేశాల మేరకు చిగురుమామిడి మండలం రేకొండ గ్రామపంచాయతీలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, అక్రమాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చిగురుమామిడి ఎంపీవో కిరణ్ కుమార్ గురువారం రోజున క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఫిర్యాదులో పేర్కొన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సమీపంలోని బోరు, చెరువు కట్ట వద్ద మొక్కల ధ్వంసం,కాల్చిన చెట్లు తొలగింపు పేరుతో జరిగిన పనులను పరిశీలించారు. అయితే, ఫిర్యాదులో పేర్కొన్న గ్రామపంచాయతీ తీర్మానాలు, బిల్లులు, ఓ చర్లు, మెజర్‌మెంట్ బుక్స్ (ఎంబి), బ్యాంకు లావాదేవీలు, అనుమతి పత్రాలు తదితర కీలక రికార్డులను పరిశీలించకుండానే విచారణ ముగించారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. క్షేత్రస్థాయి పరిశీలనతోనే సరిపెట్టి, రికార్డు ఆధారిత విచారణ నిర్వహించకుండా ప్రక్రియను ముగించారని వారు పేర్కొన్నారు. విచారణ అనంతరం ఎలాంటి విచారణ నివేదికను అందజేయకుండా, 20 రోజుల తర్వాత ఇస్తాం అని మోఖికంగా మాత్రమే తెలిపారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. దీంతో విచారణ పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అన్ని రికార్డులను స్వాధీనం చేసుకుని, జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో తిరిగి సమగ్ర, నిష్పక్షపాత విచారణ నిర్వహించి, అక్రమాలు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు.





నాలుగు వరుసల రోడ్డు పనుల విస్తరణకు హైకోర్టు బ్రేక్

మధ్యంతర స్టేటస్ కో ఉత్తర్వులతో పనుల నిలిపివేత

నోటీసులపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం నుండి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ వ్యవహారంలో చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో నాలుగు వరసల రహదారి విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నాలుగు వరుసల రహదారి విస్తరణ అంశంపై దాఖలైన రిట్ పిటిషన్లపై బాధితులకు స్టేటస్ కో (యధాతథ స్థితి) కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు ఉపశమనం కల్పించింది. మొదట ప్రధాన పిటిషనర్ సుందరగిరి గ్రామస్థులు కందుకూరి లక్షణాచారి, కక్కెర్ల బాలయ్య, కెమ్మసాగరం వెంకటయ్య, ఓరుగంటి భారతి దేవి, వంతడుపుల మల్లయ్య, పిట్టల రమేష్, గైని శ్రీనివాస్, బొల్లబత్తిని రాజేశం, మొలుగూరి వెంకట్రాడ్డి, వంతడుపుల వినయ్, సిలుమోజు యశోద మొదలైన 11 మంది దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై ఆగస్ట్ 4న విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద 11 మంది మందికి చెందిన ఆస్తులపై ప్రస్తుతం ఉన్న పరిస్థితి యథా తదంగా కొనసాగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు స్టేటస్ కో జారీ చేశారు. దీంతో పిటిషన్ బాధితులకు హైకోర్టు తాత్కాలిక రక్షణ కల్పించింది. వాదన ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ గార్లకు ఇండ్ల కూల్చివేతపై ఎలాంటి అధికారాలు ఉన్నాయని? గ్రామ ప్రజలకు ఎలా నోటీసులు జారీ చేశారని తెలిపారు. అధికారులు చట్టబద్ధమైన ప్రక్రియ అనుసరించకుండా తమ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా, భవిష్యత్తులో 4, 6 వరుసల రహదారి నిర్మాణం బైపాస్ ద్వారా రోడ్డు నిర్మిస్తే బాగుంటుందనే విషయం ఆలోచించకుండా, నష్టపరిహారం చెల్లించకుండా, రోడ్డు విస్తరణ పేరుతో తమ ఆస్తులపై చర్యలకు సిద్ధమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. పిటిషనర్ల తరపున న్యాయవాదులు వి వెంకట సుబ్రహ్మణ్యం, దాసరి శ్రీనివాస్ రెడ్డి వారి వాదనలు వినిపించడం జరిగింది. దీనిపై స్పందించిన హైకోర్టు తదుపరి విచారణ వరకు ఆస్తులపై కూల్చివేయడం స్వాధీనం లేదా ఇతర జోక్య చర్యలు చేపట్టరాదని స్పష్టం చేస్తూ స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 11 2026 కు వాయిదా పడింది. ఈ నాలుగు వరసల రహదారి విస్తరణ అంశంపై పిటిషనర్లుకు హైకోర్టులో స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేయడం హుస్నాబాద్ నియోజకవర్గం లో చర్చనీయాంశ గా మారింది. చట్టబద్ధమైన ప్రక్రియ ప్రజల అభ్యంతరాల పరిశీలన, భవిష్యత్తులో4,6 వరుసల రోడ్డుకు, నేషనల్ రోడ్డుకు, గ్రీన్ ఫీల్డ్ రహదారికి బైపాస్ రోడ్డు అనుకూలమని ప్రతిపాదన, అదేవిధంగా ఉత్తర తెలంగాణ నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తులో మంచి ప్రదాన రాష్ట్ర, జాతీయరహదారి నిర్మించాలంటే బైపాస్ రోడ్డు ద్వారానే నిర్మించాలని,తగిన నష్టపరిహారం వంటి పలు అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ద్వారా స్పష్టం చేస్తున్నాయని న్యాయవార్గాలు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి రోడ్డు వెడల్పు పనులు హైకోర్టు స్టే ఇవ్వడంతో మధ్యలోనే పనులు ఆపివేయడం తో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు.



కమలాపూర్ మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమీక్ష

రైతు, ప్రజా సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు

జయశంకర్ సార్ కు ఘన నివాళి

కమలాపూర్: ప్రభాత వార్త

.తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి ని పురస్కరించుకుని గురువారం కమలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీడీఓలతో విస్తృత స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎమ్మెల్యే మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శాఖల వారీగా సమీక్షి ంచారు. వ్యవసాయం, హార్టికల్చర్, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, నీటిపారుదల, విద్యుత్, రెవెన్యూ, ఉపాధి హామీ తదితర శాఖల పనితీరుపై అధికారుల నుండి వివరాలు తీసుకున్నారు

.రైతుల సమస్యలపై కీలక నిర్ణయాలు

యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకూడదని, యాప్ విధానాన్ని పక్కన పెట్టి నేరుగా ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని సమావేశంలో తీర్మానించారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కన్నెపల్లి నుండి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలని, దీనివల్ల రైతులు సాగునీటి సమస్య లేకుండా పంటలు పండించుకునే వీలుంటుందని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు కమలాపూర్ మండల కేంద్రంలో కేసీఆర్ ఇచ్చిన ఇళ్ల పట్టాల స్థలాల్లో నిర్మించిన ఇళ్లపై నుండి వెళ్తున్న 11కె వి విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి నాణ్యమైన తాగునీటిని నిరంతరం సరఫరా చేయాలని, ఎక్కడైనా అంతరాయం వస్తే వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులను కోరారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, తాగునీరు, విద్యుత్, సాగునీరు వంటి మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేయాలని, గ్రామాల్లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని ఆదేశించారు

.సంక్షేమ పథకాలపై దృష్టి

ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. రైతులు, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్ యమని, ఈ విషయంలో ఎవరైనా నిరక్ష ్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మండలంలోని సర్పంచులను శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వివిధ గ్రామాల సర్పంచులు,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రాజేష్, సతీష్, రమేష్, రాజు, కుమార్,మండల స్థాయి అధికారులు, ఎంపీడీఓ బాబు,మండల తహసిల్దార్ సురేష్, ఎంఈఓ శ్రీధర్,ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



నిధులు లేకుండా బిల్లులు ఎలా చెల్లించాలి?

కమలాపూర్ మండల సర్పంచుల ఆవేదన

కమలాపూర్: ప్రభాత వార్త.

సర్పంచులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదు. నిధులు లేకుండానే గ్రామాల్లో ప్రజలకు అవసరమైన కనీస సేవలు అందించాలని మమ్మల్ని ఒత్తిడి చేస్తున్నారు. ఇదే సమయంలో గతంలోని పాత సర్పంచుల కాలంలో పెండింగ్‌లో ఉన్న కరెంటు బిల్లులను కూడా మేమే చెల్లించాలని ఎంపీ ఓ సర్పంచులపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. ఇది పూర్తిగా అన్యాయమని కమలాపూర్ మండలంలోని సర్పంచులందరూ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. ఆ నిధులు కూడా పాత బకాయిలకు సరిపోని పరిస్థితి ఉంది. మేము కొత్తగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించిన బిల్లులను కూడా ఇంకా చెల్లించుకోలేదు. ఇలాంటి పరిస్థితిలో పాత బకాయిలను మా నుండి వసూలు చేయడం ఎంతవరకు సమంజసం?ఇప్పుడు త్వరలో రాబోయే 16వ ఆర్థిక సంఘం నిధుల నుండే కరెంట్ బిల్లులు చెల్లించాలని చెబుతున్నారు. ఒకవేళ ఆ నిధులను కూడా బిల్లులకే ఖర్చు చేస్తే, గ్రామాల్లో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధం వంటి అభివృద్ధి పనులు ఏమి చేయాలి? నిధులు లేకుండా గ్రామాలను అభివృద్ధి చేయడం ఎలా సాధ్యం?కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా జనరల్ మెయింటెనెన్స్ ఫండ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న మొత్తం కరెంట్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే మాఫీ చేయాలి. నిధులు విడుదల అయ్యే వరకు సర్పంచులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దు.ఈ మేరకు కమలాపూర్ మండలంలోని సర్పంచులందరూ సమావేశమై చర్చించి, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసే వరకు సర్పంచ్ లు ఎలాంటి కరెంట్ బిల్లులు చెల్లించబోమని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నిర్ణయాన్ని ఎంపీడీవో కి తెలిపారు.



సర్పంచ్ మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ప్రాథమిక

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటో తారీకు నుండి ఏడవ తారీకు వరకు ఐసిడిఎస్ అధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని తల్లులకు వివరించారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఇది పిల్లలకు మొదటి టీకాగా పని చేస్తుందని, పిల్లలలో ఐక్యూ పెరుగుతుందన్నారు. వీలైనంత త్వరగా బిడ్డకు ముర్రుపాలు పట్టించి, తల్లి డెలివరీ సిజరిన్, నార్మల్ డెలివరీ అయిన ముర్రుపాలు తప్పకుండా ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల హెడ్మాస్టరు రవీందర్, ఆశాలు ఇంద్ర, సంధ్య అంగన్వాడి టీచర్లు రమ, భాగ్య, రజిత, బాలింతలు పలువురు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలు చల్లి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి. వెంకటరమణ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి, అందించిన భావజాలం చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు జయశంకర్ సార్ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అనిల్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, సిబ్బంది , పరిపాలనా విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



జమ్మికుంటలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్



జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ముఖ్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా మార్గనిర్దేశం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ,వికాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), శానిటరీ ఇన్స్పెక్టర్ ఐ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్, టీపీఎస్ రమేష్, బిల్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమంప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ఇదే ప్రజాపాలన లక్ష్యం...వొడితల ప్రణవ్..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ప్రజలకు ఉపయోగపడే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజలకు త్వరగా అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమాన్ని, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ప్రజాపాలన ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల పరిధిలోని ఇల్లందకుంట మండలం, చిన్న కోమటిపల్లి, టేకుర్తి, బూజునూరు, రాచపల్లి, మల్లన్నపల్లి, శ్రీ రాముల పల్లి, కనగర్తి, లక్ష్మాజీ పల్లి, మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి గ్రామాల్లో 24 చెక్కులను దాదాపు ఎనిమిది లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా ఇంటి, ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పట్టణాల్లో, గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు తమ వద్దకు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామని, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇదే సూచన చేశామని తెలిపారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడమని, ఈ సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ ఛైర్మెన్ రామారావు, మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడెపు సారంగపాణిలతో పాటు డైరక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.



సీఎస్‌తో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భేటీ

800 మెగావాట్ల పవర్ ప్లాంట్, ఈఎస్ఐ ఆస్పత్రిపై ప్రత్యేక చ ర్చ ఆర్ఓబీల నిర్మాణానికి త్వరగా అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత కీలకమైన పలు ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు రామగుండం అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను ఎమ్మెల్యే సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రతిపాదిత 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు అమలైతే పారిశ్రామికాభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటును త్వరగా చేపట్టాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా నియోజకవర్గంలోని రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపాదించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించేలా రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అనుమతులు, సాంకేతిక ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.నియోజకవర్గానికి సంబంధించిన ఇతర అభివృద్ధి పనులు కూడా ఆలస్యం కాకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన పరిపాలనా, సాంకేతిక



అనుమతులు త్వరగా లభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే ప్రతిపాదనలను విన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సానుకూలంగా స్పందించారు. రామగుండం అభివృద్ధికి సంబంధించిన అంశాలను సంబంధిత శాఖలతో సమీక్షించి, అవసరమైన సమన్వయం ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలపై ప్రాధాన్యతతో దృష్టి సారిస్తామని తెలిపారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న విద్యుత్ కేంద్రం, ఈఎస్ఐ ఆస్పత్రి, ఆర్ఓబీల నిర్మాణం వంటి ప్రాజెక్టులపై సీఎస్ స్థాయిలో చర్చ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. వీటి అమలుతో ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.



తెలంగాణ ఆవశ్యకతను చాటిన గొప్ప వ్యక్తి జయశంకర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఆవశ్యకతను చాటిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది జయశంకర్ చిత్రపటం వద్ద పూలు ఉంచి తమ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేశారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు, 1969 తెలంగాణ ఉద్యమం, ఇఫ్లూ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని దేశవ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని వివరించారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకం అని చెప్పారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి షీ టీమ్ సభ్యురాలు స్నేహలత సూచించారు. గురువారం రామగుండం సీపీ ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి షీ టీమ్ వారు, ఎన్టీపీసీ, పీటీఎస్ లోని ఎంపీపీఎస్ స్కూల్ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది అనే అంశాలతో



పాటు విద్యార్థుల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తా, జనసమీకరణ ప్రాంతాలు, కాలేజీల వద్ద షీ టీమ్ నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 లేదా 112 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలని, మహిళలు ప్రయాణ సమయంలో టీ సేఫ్ యాప్ వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు స్నేహలత, మోనిక పాల్గొన్నారు.

ఆగస్టు 10 నాటికి సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి



క్వాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మండలంలో పీఎం కుసుమ్ పథకం కింద నిర్మించిన 1 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు సంబంధించిన మిగిలిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు 10 నాటికి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులనుఆదేశించారు.గురువారం మండలంలోని సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 1 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి ప్రారంభానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్లు, సాంకేతిక ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ఆగస్టు 10 నాటికి ప్లాంట్‌ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఇటువంటి సోలార్ ప్రాజెక్టులు కీలకమని పేర్కొన్నారు ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎ ్నుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూనే మిగిలిన అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ సీఈవో కోలేటి శ్రీనివాస్, సంబంధిత శాఖలఅధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వైకల్ క్యాన్సర్ రాకుండా బాలికలకు ఇంజక్షన్లు



క్వాల్వశ్రీరాంపూర్ ప్రభాతవా

మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం 14 సంవత్సరాలు బాలికలకు గర్భాశయ సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఇంజక్షన్లు వేయించారు ఈ సందర్భంగా ప్రభుత్వ డాక్టర్ శ్రీ చందన మాట్లాడుతూ గర్భాశయ సర్వైకల్ క్యాన్సర్ అనేది మహిళల గర్భాశయం కింద భాగంలో వచ్చే తీవ్రమైన వ్యాధి అన్నారు. ఇది ప్రధానంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది అన్నారు. ఇలాంటి క్యాన్సర్ రాకుండా ముందస్తు 14 సంవత్సరాలు నిండిన బాలికలు ఇంజక్షన్లు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్ సరోజన, ఏఎన్ఎం లు వాణి సునంద, సరోజన, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

పెద్దపల్లి బాలుర జూనియర్ కళాశాలలో 56 మందితో శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన తెలిపారు. గురువారం హైదరాబాద్ ఇంటర్మీడియట్ విద్యామండలి ఆదేశాల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) నందు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సిలబస్‌లోని మార్పులపై అవగాహన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో నాలుగు సబ్జెక్టులు అయినటువంటి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, హిందీ పైన ఈరోజు ఈ నెల 6, 7న ఈ ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో 56 మందితో శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ జి. రవీందర్ రెడ్డి, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కేదారేశ్వర్, ధర్మారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనంతరామశాస్త్రి, డీఏఎంఓ (డిస్ట్రిక్ట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్) శంకరయ్య పాల్గొన్నారు.

సార్ సిద్ధాంతాలు తెలంగాణకు దిక్సూచి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జయశంకర్ సార్ సిద్ధాంతాలు తెలంగాణకు దిక్సూచిగా నిలిచాయని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జయశంకర్ సార్ అని ప్రశంసించారు. రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ముందే జూన్ 11, 2011న ఆయన తుదిశ్వాస విడవడం మనందరికీ తీవ్ర విచారకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, శ్రీశైలం, నాగమణి, జనార్దన్, రమాకాంత్, సురేందర్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

తన ఆస్తిని జీవితాన్ని తెలంగాణకై అంకితం చేసిన మహనీయులు

ఆచార్య కొత్తపల్లి జయశంకర్

మున్సిపల్ చైర్ పర్సన్

వడ్నూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహనీయులు స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చొప్పదండి మునిసిపల్ కార్యాలయంలో ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి చైర్ పర్సన్ సరిత, కమిషనర్ నాగరాజు లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ 1960 ఉద్యమానికి ముందు ముల్కీ ఉద్యమం నుంచి చురుకుగా పాల్గొని పరిస్థితులను నిశితంగా క్షుణ్ణంగా పరిశీలిస్తూ వచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరువతి, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య లతోపాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల మండలంలో ఘనంగా జయశంకర్ జయంతి

మల్యాల/ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ 92 వ జయంతి సందర్భంగా గురువారం మల్యాల బ్లాక్ ఏరియా లోని సోనియా గాంధీ గుడి వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నక్క అనిల్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, సర్వపూర్ సర్పంచ్ జంగిలి హన్మంత్, మల్యాల, తాటిపల్లి ఉపసర్పంచులు కటుకం వినయ్, లక్ష్మణ్ చారి,కాంగ్రెస్ నాయకులు బండి రవి, గుర్రం శ్రీకాంత్, చెటపల్లి నరేష్, శ్రీకాంత్ చారి దూస వెంకన్న, కోల రాజేశం, బివి రమణ, కిషన్ రెడ్డి , మల్లయ్య, హరినాథ్, వెంకటేష్,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో,,,,మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్షి మ్మ, సూపర్వైజర్ భగత్ సిబ్బంది పాల్గొన్నారు,

ఇంటర్ సిలబస్ మార్పుతోనూతన బోధన పద్ధతులు అవలంబించాలి

మల్యాల/ ప్రభాతవార్త

ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ మొదటి సంవత్సరం సిలబస్ మార్పు జరిగినందున విద్యార్థులకు కొత్త అంశాలు బోధన వ్యూహాలు ప్రాక్టికల్స్ తదితర అంశాలపై అధ్యాపకులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంతో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేపట్టాలని నోడల్ ఆఫీసర్ శరత్ కుమార్ కోరారు, ఈ సందర్భంగా నూతన సిలబస్ మార్పు అంశంపై మల్యాల కళాశాల ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ, వి, రామకృష్ణ మల్లయ్య నాగభూషణం నిర్మల వేణు లక్ష్మణ్ తదితర రిసోర్స్ పర్సన్ లు భౌతిక శాస్త్రం, వృక్షశాస్త్రం ,జంతుశాస్త్రం, పౌర నీతి శాస్త్రం సబ్జెక్టుల పై వారు అవగాహన కల్పించారు,



పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే అమలుపరచాలి

డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షు వైద్యుల రాజిరెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చొప్పదండి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి ఉత్కం వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాగం పేట ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పి.ఆర్.సి. కమిటీ వేసి మూడు సంవత్సరాలు పూర్తిగావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ముఖ్యమంత్రి కమిషన్ రిపోర్టును తెప్పించుకోకపోవడం శోచనీయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పి.ఆర్.సి. ని అమలు చేస్తానని వాగ్దానం చేసిన అంశాన్ని మర్చిపోయి కాలయాపన చేయడం తగదన్నారు, భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వము పెండింగ్లో పెట్టని విధంగా ఆరు (6)డి.ఏ. లను పెండింగ్లో పెట్టిన ఘనత మన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని దుయ్యబట్టారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని తెలిపినారు. రాష్ట్ర కౌన్సిలర్ కానిగంటి రాజమోళి మాట్లాడుతూ హెల్త్ కార్డుల పేరిట గత మూడు నెలల నుండి ప్రభుత్వ ఉద్యోగుల నుండి ఎ్చదాను వేతనం నుండి వసూలు చేస్తూ నేటి వరకు విధివిధానాలు వెల్లడించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లిందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని అదేవిధంగా అన్ని రకాల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒకే రకమైనటువంటి వసతులు కల్పించాలని కోరారు, మరొక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సముద్రాల అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయుల సమస్యలను అలాగే ఉపాధ్యా అర్హత పరీక్ష (టెట్) కు సంబంధించిన నిబంధనలను మార్చి అందరికీ ఒకే విధమైనటువంటి అర్హత మార్కులను కేటాయించాలని, 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అర్హత నుండి మినహాయించాలని ఈ సందర్భంగా కోరినారు. ఆగస్టు 19వ తేదీన జిల్లా కలెక్టర్ల కార్యాలయం ఎదుట నిర్వహించే యు పి ఎస్ సి ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై తమ నిరసన గళాన్ని వినిపించాలని కోరినారు.ఈ సభ్యత్వ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ యం.శ్రీకాంత్, యస్.సురేందర్, జి.వీరేశం , ఎండి.షరీఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దినకర్, రాజకుమార్, శ్రీనివాస్, నరసయ్య, వెంకట రామ్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

చొప్పదండి,ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లలో పర్యటించి తల్లిపాల వారోత్సవాల గురించి, ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణ హరి, దూస రాము, కొల్లూరి జితేందర్, వల్లాల జగన్, కోడూరి కృష్ణమూర్తి, లక్షీ శ్మకాంతం, దూస కైలాస పతి ఓ పాటు పలువురు పాల్గొన్నారు.

మహిళలు తక్షణ ఉద్యోగం పొందే కోర్సులు రాయితీపై ప్రవేశాలు

డైరెక్టర్ విజయ్ కుమార్

చొప్పదండి,ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ ఆపైన చదివిన మహిళలకు గొప్ప అవకాశంగా పలు కోర్సుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ భక్తు విజయ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని అద్వైత కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో జె ఎన్ సి టి ఇ హైదరాబాద్ ద్వారా అనుమతి పొందటం జరిగిందని విజయ్ తెలిపారు. కోర్సులు డిప్లమా ఇన్ ప్రీ ప్రైమరీ టీచర్, డిప్లమా ఇన్ ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్ ట్రైనింగ్, డిప్లమా ఇన్ కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్, డిప్లమా ఇన్ నర్సరీ టీచర్ ట్రైనింగ్, డిప్లమా ఇన్ అబాకస్ టీచర్ ట్రైనింగ్ కోర్స్, డిప్లమా ఇన్ వేదిక్ మ్యాథ్స్ టీచర్ ట్రైనింగ్ కోర్స్ ఒక సంవత్సర వ్యవధి కాలంలో ఈ కోర్సు కాల పరిమితి ఉంటుందని విజయ తెలిపారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని, ఈనెల 8లోగా తీసుకుంటే ఫీజులో 15 శాతం రాయితీ ఉంటుందన్నారు. అడ్మిషన్లకు చివరి తేదీ ఈ నెల 13 గా ఉందని విజయ్ తెలిపారు.

ప్రకృతి పరవశిస్తేనే మనిషి మనుగడ

జిల్లా కౌన్సిల్ ఫోరం మాజీ చైర్మన్ గంగరాజు

చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రకృతి పరవశిస్తేనే మానవ మనుగడ కొనసాగుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కౌన్సిల్ ఫోరం మాజీ చైర్మన్ గంగరాజు కోరారు. ఈ మేరకు గురువారంరాహుల్ నాన్న జన్మదినం సందర్భంగా మాతా మాణికేశ్వరి ఆలయ ప్రాంగణంలో ప్రకృతి సంస్కృతిని పెంపొందించుటకు మొక్కను నాటారు మాజీ జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్, 6వ వార్డు కౌన్సిలర్ వడ్నూరి గంగరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ అందించడంలో, స్వచ్ఛమైన పండ్లు ఫలాలను అనుభవించుటకు, చెట్లు నాటడం వల్ల వర్షాలు అధికంగా కురుస్తాయని, రాష్ట్రవ్యాప్తంగా అటవీ ప్రాంతం తక్కువగా ఉన్న జిల్లాలలో కరీంనగర్ రెండవ స్థానంలో నిలవడం చాలా బాధాకరం భవిష్యత్తులో ఆక్సిజన్ కొనుక్కోవలసిన దుస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని గమనించి ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఉండే ప్రత్యేక రోజులలో మొక్కలు అధికంగా నాటి వాటిని పోషించాలని ఈ సందర్భంగా అన్నారు. సింహాచలం రాహుల్ జన్మదినం పురస్కరించుకొని ఈ సందర్భంగా పండ్ల మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం

శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర చర్యలు చేపట్టాలి

- భక్తులకు అసౌకర్యం కలగకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి
- రాజన్న జోన్ 3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్
- వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన డీఐజీ

వేములవాడ, ప్రభాతవార్త:

సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర చర్యలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్లను తరుచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రాజన్న జోన్ 3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. గురువారం వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని రాజన్న జోన్ 3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయానికి సంబంధించిన ఇన్స్పెక్షన్ బుక్, క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్, ట్రయల్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. ఫోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. ప్రతి కేసులో ఎస్ఓపి ప్రకారం దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కార్యాలయంలో 5ఎస్ అమలును పరిశీలించిన డీఐజీ ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహిస్తూ 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీని మరింత పెంచాలన్నారు. డీఐజి వెంట ఎస్పీ మహేష్ బిగితే, డీఎస్పీ శ్రీనివాసులు, సిఐలు, ఎస్ఐలున్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని వేములవాడ టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ అన్నారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త, మహానీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి సిఐ వీరప్రసాద్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు బావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, రామ్‌మోహన్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

50 వేల ఆర్థిక సహాయం అంద జేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయిన్ పల్లి (ప్రభాత వార్త) బోయినిపల్లి మండలంలోని మనువాడ గ్రామానికి చెందిన అవనిగంటి ఉమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50,000 విలువైన చెక్కును గురువారం బాధితుడు అవనిగంటి ఉమేష్‌కు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉమేష్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే సేవలను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన సువీన్ యాదవ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు వన్నెల రమణారెడ్డి , జోగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలి

: ప్రభాత వార్త కోనరావుపేట



హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు అన్నారు గురువారం కొనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఖిహర్ ఘర్ తిరంగాఖి కార్యక్రమ సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పార్టీ పిలుపు మేరకు ఖిహర్ ఘర్ తిరంగాఖి కార్యక్రమాన్ని మండలంలోని ప్రతీ గ్రామంలో వైభవంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లు, వ్యాపార సముదాయాలపై మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని కోరారు. ఇంటింటికీ జాతీయ జెండాలను చేరవేసే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, ప్రజా సంక్షేమే ధ్యేయంగా కృషి చేయాలని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అధికారంలోకి రావడానికి అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ ఉపాధ్యక్షులు చింతల పరుశురాం, ఎడ్ల సుధాకర్, చీకటి మధు.., మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీశివంగలపల్లి నాయకులు జింక వెంకట్, మొతుకు మోహన్, దుండుగల బాలరాజు, చల్ల జితేందర్ రెడ్డి, బోయిన నర్సయ్య, పొన్నం మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ లంబ వేణు, డా. మల్లేశం తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బోయిన్ పల్లి లో ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళి

: బోయిన్ పల్లి.(ప్రభాత వార్త) బోయిన్ పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఎంతో స్ఫూర్తి నిచ్చిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ పార్టీ మండ ల ప్రధానకార్యదర్శి గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కన పల్లి కరుణాకర్, కన్నం సాగర్, మల్లారపు చెందు, బోయిని రాజు, మడిశెట్టి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

రూ.7.5లక్షల ఎల్ఓసి అందజేత

వేములవాడ, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణ పరిధి ముష్టిపల్లికి చెందిన జడల సునీల్ కుమార్ రూ.7.5లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. సునీల్ కుమార్ పార్కిన్సన్స్ వ్యాధితో బాధ పడుతూ నిమ్స ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ప్రభుత్వం నుంచి సిఎంఆర్పిఎఫ్ కింద 7.5 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఆ ఎల్ఓసిని బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్‌కు ఈ సందర్భంగా సునీల్ కుమార్, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

భీమన్నను దర్శించుకున్న రాజన్న జోన్ 3 డిఐజి

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ లోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని రాజన్న జోన్ 3 డిఐజి సన్‌ప్రీత్‌సింగ్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డిఐజికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికి, వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ నవీన్ కుమార్ డిఐజికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం డిఐజి స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ వీరప్రసాద్, ఏఈఓలు జయకుమారి, ఎన్.మహేష్, పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, పి.శ్రీనివాస్, ఎన్.నరేందర్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, పాల్గొన్నారు.

బూరుగు పల్లిలో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

: బోయిన్ పల్లి.(ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ శంకర్ సార్ సేవలు మరువలేము అని అన్నారు. వారు తెలంగాణకు ఎంతో గాను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, బిజెపి రాష్ట్ర యువ నాయకులు సూదుల అక్షిత్ పటేల్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంథని వార్త

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ముత్తారం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ పిలుపునిచ్చారు. ముత్తారం ప్రభుత్వ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. శ్రీధర్, అధ్యాపక బృందం, విద్యార్థులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి



అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు, ఆయన ఆశయాలు ఎంతో ప్రాముఖ్యమైనవని, వాటిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సమాజ శ్రేయస్సుకు, విద్యాభివృద్ధికి జయశంకర్ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. శ్రీధర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. రాజేశం, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలి

మిషన్ భగీరథలో లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం
ప్రణాళిక రూపొందించాలి నిర్దిష్ట గడువులో వీబీజీరామ్‌జీ పనులు, జలసిరి కార్యక్రమాన్ని పూర్తి చేయాలి
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా పాల్గొని వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, ఐసిడిఎస్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, ఆర్ అండ్ బి, వీబీజీరామ్‌జీ పనుల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో





అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు తరచూ గ్రామాల్లో పర్యటించాలని, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా పైప్‌లైన్ వ్యవస్థలోని లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి అవసరమైన నిధుల మంజూరుకు కార్యాచరణ ప్రణాళిక అందజేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరం సాగేలా దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే బాగు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లేలా ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించడంతో పాటు యూరియా కొరత లేకుండా పకడ్బందీగా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వీబీజీరామ్‌జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమంలోని ఇంకుడు గుంతలు, పంటకుంటల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఎం. రవీందర్, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఎస్పీ మంథని నియోజకవర్గ సమీక్ష సమావేశం

మంథని రూరల్ ప్రభాతవార్త:

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. మంథని అసెంబ్లీ ఇన్చార్జి జనగామ రవికుమార్ అధ్యక్షతన మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బీఎస్పీ జోన్ ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సెక్టార్ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. అలాగే అక్టోబర్ 9న నిర్వహించే



బీఎస్పీ వ్యవస్థాపక నేత కాన్షీరాం వర్ధంతి సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి బాల కళ్యాణ్, పంజా పార్లమెంట్ ఇన్‌చార్జి కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, జిల్లా కోశాధికారి పులిపాక బొండ్యాలు, మంథని నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, ఉపాధ్యక్షుడు ఏట సంపత్, ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, కార్యదర్శి కోటప్పర్తి చంద్రశేఖర్, రామగిరి మండల అధ్యక్షుడు వేణుకుంట్ల, ఇరుగురాల సదానందం, గజ్జల సురేష్, పేగ నరేష్, బూడిద గట్టయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, రానున్న కార్యక్రమాల విజయవంతంపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

ముత్తారం, ప్రభాతవార్త:

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని బిఆర్ఎస్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్ పేర్కొన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ నేతృత్వంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి



ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ నాయకులతో కలసి ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా ఆయన చూపిన బాట నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్యాల శంకర్, రాగుల రవీందర్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్, నాయకులు తుటి ప్రవీణ్, వార్డు మెంబర్ పింగళి మోనిక సురేందర్, నాయకులు సిద్ధ శ్రీనివాస్, తుముల చందు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుని పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రానికి చెందిన మిన్నాపురం రాధమ్మ, కాల్వ మల్లారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం గురువారం పరామర్శించారు. మృతుల ఇండ్లకు వెళ్లి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అమ్ము రవి, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపల్లి సురేందర్, కాంగ్రెస్ నాయకులు గుడి కొండల్ రెడ్డి, డాక్టర్ కేవీ చారి, తాటిపాముల శంకర్, ముదురుకోళ్ల నగేష్, గుడి రాములు, వెల్మరెడ్డి సంజీవరెడ్డి, అల్లం దేవేందర్ రెడ్డి, గుడికందుల కుమార్, మిన్నపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్,గద్దర్‌కు ఘననివాళులు



మంథని ప్రభాతవార్త:

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ప్రజా యుద్ధనౌక, కవి ,రచయిత, గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్, గద్దర్ జయంతి సందర్భంగా యూవజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వారికీ ఘనంగా నివాళులు అర్పించారు మున్సిపల్ చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్ టి ఏ మెంబెర్ మంథని సురేష్,ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ,మున్సిపల్ వైస్ చైర్మన్ సహెందర్ రెడ్డి ,ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్ లు, గ్రామ ఉప సర్పంచ్ లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అన్ని విభాగల నాయకులు పాల్గొన్నారు

ఏక్లాస్‌పూర్‌లో జయశంకర్ జయంతి

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని వేడుకలను ఏక్లాస్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పల పర్వతాలు,వార్డు సభ్యులు బండి లావణ్య శంకర్, గువ్వల రాజశేఖర్, జంజర్ల శశికళ, ప్రభాస్, పంచిక దేవేందర్, గుడిమల్ల తిరుపతి, గంట ప్రశాంత్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దులపల్లిలో తల్లిపాల వారోత్సవాలు..

చిన్నారులకు అన్నప్రాసన, పౌష్టికాహార పంపిణి

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి పౌష్టికాహారం పంపిణీ



చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య, పోషణ సేవలను అందిస్తున్నదని తెలిపారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే తల్లిపాలే శిశువుకు తొలి రోగనిరోధక శక్తిని అందించే సంపూర్ణ ఆహారమని, ప్రతి తల్లి తన బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటల తిరుపతి, అంగన్వాడి టీచర్ గజ్జెల శైలజ, ఆశా వర్కర్లు జుపాక వేణ, బొల్లం రజిత, విద్యార్థులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పెగడపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు లలిత చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాలు, ఆయన ఆశయాలు, అలాగే నీళ్లు,నిధులు, నియామకాలు అనే సిద్ధాంతంపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లచ్చయ్య, మాధవి, శంకరయ్య, శ్రావణ్ కుమార్, జ్యోతి, లక్ష్మ ణ్, విజయ్ కుమార్, వేణుగోపాల్, శ్రీనివాస్, శ్రీధర్, రమేష్, అహమ్మద్ ఖాన్, అనురాధతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. పెగడపల్లి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరగల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్, చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్, దేశెట్టి లక్ష్మీ రాజం, శ్రీరామ్, అంజయ్య, బాలసాని శ్రీనివాస్, సంకిటి శ్రీకాంత్ రెడ్డి, అజ్మీర అంజి నాయక్, నాయకులు పూసాల తిరుపతి, తౌటు గంగాధర్, కుంచ రాజేందర్, కొత్త శ్రీనివాస్, తోట విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి

గొల్లపల్లి, ఆగష్టు 6 (ప్రభాతవార్త):

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా



జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్ యంగా తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రాంతీయ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా సేవలందించిన గొప్ప విద్యావేత్తగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,డైరెక్టర్లు కట్ట లక్ష్ మణరావు, కొక్కుల జలంధర్, జరిపోతుల కొమురయ్య, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోలుకల రాజగణేష్, యూత్ అధ్యక్షుడు తిప్పర్తి కుమార్, ఎదులాపురం భాస్కరాచారి, భూమయ్యచారి, లక్ష్ మణచారి, సజ్జనపు రవి, శ్రీకోటి నీలకంఠం, వంశీకృష్ణ, నరసింహాచారి, రాజన్న, అరుణ్ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యకరం

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు

గొల్లపల్లి, ఆగష్టు 6 (ప్రభాతవార్త):

తల్లిపాలు శిశువులకు సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించి ఆరోగ్యవంతమైన జీవితానికి పునాది వేస్తాయని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గొల్లపల్లి, ఇబ్రహీంనగర్ అంగన్వాడి సెక్టార్ల పరిధిలోని తిరుమలాపూర్ పీడీ, అబ్బాపూర్ గ్రామాల అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలకు శ్రీమంతం,



చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచులు మాట్లాడుతూ, ప్రసవం అనంతరం వచ్చే ముర్రుపాలు యాంటీబాడీలతో సమృద్ధిగా ఉండి, శిశువుకు తొలి సహజ టీకాలా పనిచేస్తాయని తెలిపారు. అవి బిడ్డ జీర్ణవ్యవస్థను రక్షి ంచి, వివిధ ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడతాయన్నారు. శిశువు ఎదుగుదలకు అవసరమైన ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు తల్లిపాలలో సమతుల్య మోతాదులో లభిస్తాయని, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాలని సూచించారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ పీడీ, అబ్బాపూర్ సర్పంచులు కాశ అంజలిగంగాధర్, చిట్యాల సౌందర్యసురేష్, ఉపసర్పంచ్ మస్కం అంజనేయులు, వార్డు సభ్యుడు నరేష్, అంగన్వాడీ సూపర్వైజర్లు జానకి, జ్యోతి, అబ్బాపూర్ ఇన్‌చార్జి అంగన్వాడీ టీచర్ శ్యామలత, తిరుమలాపూర్ టీచర్లు లాల్బి, హరిత, రజిత, ఆశ కార్యకర్తలు, బాలింతలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై కఠిన చర్యలు

గుంజపడుగులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎస్పై కృష్ణసాగర్ రెడ్డి

గొల్లపల్లి, ఆగష్టు 6 (ప్రభాతవార్త):

ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గొల్లపల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి హెచ్చరించారు.రెవెన్యూ సిబ్బందితో కలిసి గురువారం మండలంలోని గుంజపడుగు గ్రామంలో ఎస్సై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని అనుమానాస్పద ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించి పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, కొనుగోలు చేయడం లేదా ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు తమ ప్రాంతాల్లో ఎవరైనా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడం లేదా రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా రెవెన్యూ అధికారులకు తెలియజేసి సహకరించాలని ఆయన కోరారు.ఈ తనిఖీల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) బాపురెడ్డి, జీపీఓ శ్రీకిషన్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్షి ్మ తో పాటు కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ చిలుముల లావణ్య, వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జయశంకర్



చిత్రపటానికి పూలమాలలు వేసి,ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో కృషి చేశారని,ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్షి ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్, సంగి ఆనంద్, చీపిరిశెట్టి రాజేష్, ఒజ్జల లక్ష్ మణ్, ముడుసుల ప్రశాంత్, వీరవేని నాగలక్షి ్మ, చుక్క సంధ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోడకర పత్రిక ఆవిష్కరణ

బుగ్గారం ప్రభాతవార్త

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రవేశ గోడ కరపత్ర ఆవిష్కరణ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. జిల్లా విద్యాధికారి రాములు. మరియు తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ చేతుల మీదుగా గోడ కర పత్రికలను ఆవిష్కరించడం జరిగినది. దీనిలో భాగంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలోనే చదువుకి దూరమై. చదవాలనే కుతూహలం ఉన్న యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణత పొంది ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా జిల్లా అధికారి రాములు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లోనీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారి వారి గ్రామాల్లో చదువుకు దూరమైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పించే గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా ప్రోత్సహించగలరను తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో టాస్ ఉమ్మడి కర్మ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ మాట్లాడుతూ అక్షరస్యతలో వెనుకబడిన మన తెలంగాణ రాష్ట్రాన్ని నూటికి.నూరు శాతం అక్షరాస్యతను పెంపొందే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా గ్రామాల్లోని యువకులు కనీసం ఇంటర్ వరకు చదువుకునే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా టాస్ లో చేర్పిస్తూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. డాక్టర్ నక్కరాజు. సిరిపురం రాజేందర్. గడ్డం రమేష్



అభివృద్ధి పనుల్లో
నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
రామగుండం, మంథని నియోజకవర్గాల పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, అన్ని పనులను సెప్టెంబర్ ఆఖరు నాటికి పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో రామగుండం, మంథని నియోజక వర్గాల పరిధిలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యవేక్షణ సమావేశం నిర్వహించారు. పాఠశాలల మరమ్మత్తులు, నూతన తరగతి గదుల నిర్మాణాలు, ఆరోగ్య ఉప కేంద్రాల (హెల్త్ సబ్ సెంటర్లు) నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు, నిరుపేద ప్రజలకు అవసరమైన సౌకర్యాలు సమకూరేలా నాణ్యమైన ప్రమాణాలతో భవనాలు నిర్మించాలన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా చేపడుతున్న ప్రయాణికుల బస్సు షెల్టర్లు, వైకుంఠధామాలు, పిల్లల పార్కుల పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజల వినియోగానికి సిద్ధం చేయాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్య లను అధిగమిస్తూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు కలిసిక ట్టుగా శ్రమించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సూపరిం టెండింగ్ ఇంజనీర్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటయ్య, ఆసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



నగరమంతా నాకాబందీ
తనిఖీలలో 256 కేసులు నమోదు
అడిషనల్ డీసీపీ వెంకటరమణ.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కమిషనరేట్ పోలీసులు బుధవారం రాత్రి నాఖబంది నిర్వహించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కమిషనరేట్ పరిధిలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రధాన కూడళ్లు, బస్ స్టాండ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు , సరిహద్దు పాయింట్ల వద్ద ప్రత్యేక చెక్ పాయింట్లు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టి మొత్తం 256 ఇచలాన్ కేసులు నమోదు చేశారు. స్పాట్ చలాన్ల ద్వారా 78,930 జరిమాన విధించారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో కొనసాగిన తనిఖీల్లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తూనే వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి క్రమశిక్షణతో వాహనా లు నడపాలని అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, నంబర్ ప్లేట్లు సరిగా లేకపోయినా, పత్రాలు లేకుండా వాహనా లు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

దివ్యాంగులకు ఉచిత శిక్షణ,
ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు
పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్
హైదరాబాద్‌లో నియామకాలు.. 18 నుండి 40 ఏళ్ల వారు అర్హులు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: దివ్యాంగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించి ప్రసిద్ధ కంపెనీల్లో ఉద్యోగావకా శాలు కల్పిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ చెప్పారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఆగస్టు 12 బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ చదివి 18 నుండి 40 ఏళ్ల వయస్సు ఉండి శారీరక వైకల్యం, వినికిడి లోపం, పాక్షిక చూపు లోపం ఉన్నవారు ఈ ఇంటర్వ్యూలకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి హైదరాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ మేళాలో రిటైల్ అసోసియేట్, సేల్స్ అసోసియేట్, క్యాషియర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ ఎగ్జిక్యూటివ్/సూపర్వైజర్, ఇన్వెంటరీ అసోసియేట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కస్టమర్ సపోర్ట్, టెక్నికల్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, బీపీఓ/ప్రాసెస్ అసోసియేట్, హెల్ప్ డెస్క్, ఫ్రంట్ ఆఫీస్, గెస్ట్ రిలేషన్స్, హౌస్ కీపింగ్ అసోసియేట్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్, బ్యాంకింగ్ కస్టమర్ సర్వీస్ ఆఫీసర్, రిలేషన్‌షిప్, బ్యాక్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ అసోసియేట్, మెషిన్ ఆపరేటర్, క్వాలిటీ ఇన్‌స్పెక్టర్, ప్యాకింగ్ అసోసియేట్, వేర్‌హౌస్ అసోసియేట్, పికర్ అండ్ ప్యాకర్, డెలివరీ అసోసియేట్, ఇన్వెంటరీ, లాజిస్టిక్స్ కోఆర్డినేటర్, ఆర్డర్ ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.అర్హులైన అభ్యర్థులు తమ రెజ్యూమ్, సదరం సర్టిఫికేట్, ఆధార్, పాన్ కార్డు, విద్యార్హతల జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్ ఫోటోలతో ఆగస్టు 12న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కలెక్టరేట్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 8985336947, 8121262441, 9281408587, 7330637711 నంబర్లలో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు.

ఆగస్టు 10 నాటికి ఎస్ఐఆర్
డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి కావాలి
సాదాబైనామా దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ అనంతరమే నిర్ణయం : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 10 నాటికి పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములతో కలసి వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులతో విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి ప్రతి దరఖాస్తుదారునికి నోటీసులు ఇచ్చి, క్షేత్రస్థాయిలో నిశితంగా విచారించిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను సాదాబైనామా కింద క్రమబద్ధీకరించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. భూముల రీసర్వే పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రతి లైసెన్స్‌డ్ రీసర్వేయర్ రోజువారీ లక్ష్యంలో భాగంగా కనీసం 45 ఎకరాల సర్వే పూర్తి చేయాలని సూచించారు.మీసేవ సేవలైన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం జరగకూడదని, ప్రజలకు ఎలాంటి అవస్థలు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, ఓటరు నమోదుకు అవసరమయ్యే ఎఫ్ఆర్సీ ధ్రువీకరణ పత్రాలను తక్షణమే జారీ చేయాలని సూచించారు. మ్యుటేషన్లు, వారసత్వ మార్పిడులు, రికార్డుల సవరణలు, అప్పీళ్లను వేగంగా కొలిక్కి తీసుకురావాలన్నారు. ధరణి నుంచి భూ భారతికి మారిన రికార్డుల పరిశీలనలో అధికారులు పూర్తి శ్రద్ధ వహించాలని, ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వెంటనే తొలగించాలని చెప్పారు. ప్రజలకు నమ్మకమైన, ఖచ్చితత్వంతో కూడిన రెవెన్యూ సేవలు అందడమే ప్రాధాన్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు బి. గంగయ్య, సురేష్, తహసీల్దార్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో
సత్తా చాటిన పారమిత విద్యార్థులు



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: నగరంలోని పారమిత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చాటి ముగ్గురు బంగారు, ఐదు రజిత, ఒక కాంస్య పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారనీ స్కూల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జరిగిన పోటీల్లో వి. సిరిచందన, గాలి శ్రేయాన్షి, ఇల్లందుల అయాన్ బంగారు పతకాలు కైవసం చేసుకున్నారనీ తెలిపారు. అ లఉమ్మే హని, ఆయేషా పర్వీన్, శనిగరపు తేజవర్ధన్, ఆరోహి గోనె, విలాస్ కస్తూరి రజిత పతకాలు, తన్విశ్రీ కాంస్య పతకం సాధించారు. హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆగస్టు 7, 8న జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, కవిత ప్రసాద్ తెలిపారు. విజేతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

అల్ఫోర్స్ లో గ్రీన్ కార్నివల్ వేడుకలు...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలలో గ్రీన్ కార్నివల్ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. చెట్లను కాపాడడం,పెంచడం ప్రతి ఒక్కరి ప్రాథమిక విధి అని అన్నారు. సమాజంలో కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత అనే గొప్ప సందేశంతో ఈ సృజనాత్మక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా గ్రీన్ ఎగ్జిబిషన్, వ్యర్థాలతో అద్భుత వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్లు మరియు పర్యావరణ ప్రతిజ్ఞ వంటి విభిన్న కార్యక్రమా లను చక్కగా ప్రదర్శించారు. వివిధ అంశాలపై రూపొందించిన నమూనా లను, పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు. విద్యార్థులందరూ ఆకుపచ్చని రంగు దుస్తులలో విచ్చేసి సంబరాలకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కులం పేరుతో దూషించారని
సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం
పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ బాబా లక్ష్మీ
13 మందిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: కులం పేరుతో దూషించారనే మనస్తాపంతో సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన కరీంనగర్‌లో చోటు చేసుకుంది. నారాయణపూర్ సర్పంచ్ భర్త మధు బుధవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గ్రామసభలో తన భర్తను కొందరు వ్యక్తులు కులం పేరుతో తీవ్రంగా దూషించారని సర్పంచ్ బాబా లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామ అభివృద్ధి, ఇతర అంశాలపై చర్చించేందుకు నిర్వహించిన గ్రామసభలో కొందరు వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగానే తన భర్త మధును లక్ష్యంగా చేసుకుని కులం పేరుతో అవమానించారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అవమానాన్ని తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన మధు రాత్రి ఇంట్లో ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టారని తెలిపారు. ఈ ఘటనపై సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మధు ఆత్మహత్యాయత్నానికి కారణమైన 13 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వేధింపుల కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

తల్లిపాలే పిల్లలకు అమృతం....

మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు.. ..

వెల్ది అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

మానకొండూర్, ప్రభాతవార్త :

తల్లిపాలే పిల్లలకు అమృతం లాంటివని, బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని మానకొండూరు సర్పంచుల పోరం అధ్యక్షుడు, వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. గురువారం మండలంలోని వెల్ది గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కిషన్ రావు మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలని తెలిపారు. పిల్లలకు డబ్బ పాలు తాగించడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. తల్లి పాలు తాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమన్నారు. తల్లి పిల్లలకు పాలు ఇవ్వకపోవడం వల్ల రొమ్ము క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు వంటి రోగాల బారిన పడుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేవన్ , సతీష్, సరిత, అంగన్వాడీ టీచర్లు ఆర్. పద్మజ, వి. పద్మ, సీఏలు అరుణ, వనిత, ఆశా వర్కర్లు భాగ్యలు, పాల్గొన్నారు.

" వార్త దిన పత్రిక " కు స్పందన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి 6 మాసాలు పూర్తి అయినప్పటికి.... అనే వార్త మంగళవారం " వార్త దినపత్రిక " లో ప్రచురితం కాగా గురువారం డిఎల్పీఓ రవీందర్ సందర్శించి పరిశీలించారు. ఇటీవల చెల్పూర్ గ్రామంలో గ్రామ పంచాయతి అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ దందా చేస్తున్న విషయాన్ని వార్త దినపత్రికలో ప్రచురితమైంది. ఈ వార్తాంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లగా ఆయన స్పందించి చెల్పూర్ కు వచ్చారు. ఈ





పంచాయతి రహదారుల ఆక్రమణ

-- అనుమతులు లేకుండానే రియల్ దందా...

-- 6 మాసాలుగా ఆ పంచాయతిలో ఇష్టారాజ్యం...

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి 6 మాసాలు పూర్తి అయినప్పటికి ఆ గ్రామ పంచాయతి పరిధిలో అభివృద్ధి పనులకు ఇంతవరకు నోచుకోలేదు. పంచాయతి పాలకవర్గంలో 2 గ్రూపులుగా విడిపోయి అధిపత్య పోరుతోనే ఒక వర్గం పై మరోక వర్గం పోలీస్ స్టేషన్ లో దరఖాస్తులు చేసుకున్న వైనం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతిలో చోటుచేసుకున్నాయి. పంచాయతీ పోరులో పాలకవర్గ గ్రూపులు ఉండగా గ్రామంలోని కొంత మంది భూ దందా నిర్వహించేవారు ఒకరు అయితే... పంచాయతి అనుమతులు లేకుండానే రియల్ ఎస్టేట్ దందా నిర్వహిస్తూ, సిమెంట్ పోల్స్, కర్ర కొయ్యలు పంచాయతి రహదారులను ఆక్రమించుకొని ఇష్టారాజ్యంగా కొలతలు వేసుకుంటూ 8 లక్షలకు ఒక ప్లాటు అమ్మకుంటున్నారు. గ్రామపంచాయతి లోని సిసి రోడ్లకు ఇరువైపులా పంచాయతీరాజ్ చట్టం ప్రకారంగా అటువైపు 5 ఫీట్లు... ఇటువైపు 5 ఫీట్లు వదిలి పెట్టి పర్మిషన్ తీసుకోని నిర్మాణాలు చేపట్టాలి. అలాంటిది గ్రామంలో పర్మిషన్లు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గ్రామంలోని 1వ వార్డులో భూ దందాలు నిర్వహించే ఒక వ్యక్తి ఏకంగా పంచాయతి రహదారిని ఆక్రమించుకున్న సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. 1వ వార్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపాన గ్రామ పంచాయతి అనుమతులు లేకుండా, సాలా కన్వేన్షన్ అనుమతులు లేకుండా 8 లక్షలకు ఒక ప్లాటు అమ్ముకుంటున్నారు. గ్రామంలో గడిచిన 6 మాసాల కాలంలో పంచాయితీ రాజ్ శాఖ నిబంధనకు తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా పంచాయతి సిసి రోడ్లను ఆనుకోని నిర్మాణాలు జరుగుతున్న గ్రామ పంచాయతి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామంలో ప్రజలు సర్వత్రా నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని అనేక వార్డులలో సిసి రోడ్ల పై ప్రహరి గోడల నిర్మాణాలు చేపట్టడం, మెట్ల కట్టడం, ర్యాంపులు చేపట్టి నిర్మాణాల పట్ల గ్రామంలోని అనేక వర్గాల ప్రజలు గ్రామంలో డబ్బులు ఉన్న వారికి ఒక న్యాయం, డబ్బులు లేని వారికి ఒక న్యాయమా... అంటూ పంచాయతి అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో పంచాయతి రోడ్ల ఆక్రమణాలపై జిల్లా పంచాయతిరాజ్ అధికారి, మండల అభివృద్ధి అధికారి తక్షణమే విచారణ జరిపి రానున్న భవిష్యత్తు తరాల కోసం మేజర్ గ్రామపంచాయతి పరిధిలో నిబంధనల ప్రకారం వెడల్పు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెల్పూర్ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

సందర్భంగా గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయత్ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా గ్రామంలో ఎలాంటి లే అవుట్ చేయకూడదని, అలాగే అలాంటి వాటిలో ప్లాట్స్ కొన్న కూడా సేకరణ వరిగణించబడుతుందని అన్నారు. సంబంధిత ప్రాంతంలో ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

మండల బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడుగా కొండ్ర సురేష్ నియామకం

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షుడుగా కొండ్ర సురేష్ ను నియమిస్తూ, మానకొండూరు మండల బీజేపీ అధ్యక్షులు కంది రాజి రెడ్డి నియామక పత్రాన్ని గురువారం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండ్ర సురేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో దళిత మోర్చా మండల అధ్యక్షుడిగా నూతన బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ, గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కర చారి, మండల ఇన్చార్జ్ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, మండలంలోని దళిత వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తానని సురేష్ అన్నారు.



ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి..

బిజెపి నేత ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో బిజెపి మండల అధ్యక్షుడు కందిరాజి రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగయాత్ర విజయవంతం కోసం పార్టీ నేతలతో మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఈ నెల 13న, నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా యాత్రను మండలంలో విజయవంతంగా కార్యక్రమం చేపట్టాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని, ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన, ఇంటింటికీ తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, రాష్ట్ర నాయకులు అప్పని తిరుపతి, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మాణచారి, మండల ప్రధాన కార్యదర్శి బాషబోయిన ప్రదీప్ యాదవ్, ఉషాకోయిల రమేష్, మండల ఉపాధ్యక్షులు, పోచంపల్లి శ్రీనివాస్, మహిళ మోర్చా అధ్యక్షురాలు అవుదారి విజయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎస్పీ పార్టీ నాయకుడి కూతురిని పరామర్శించిన వెంకట్

సైదాపూర్, ప్రభాత వార్త:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బహుజన్ సమాజ్ పార్టీ సైదాపూర్ మండలం రామచంద్రాపుర్ గ్రామానికి చెందిన కొయ్యడ మధు ప్రమాదంలో మరణించారు. అదే యాక్సిడెంట్ లో తన కూతురికి కుడి చేయి, కుడి కాలు ఎముకలు మొత్తం విరగడం జరిగింది. హాస్పటల్ నిమిత్తం వరంగల్ ఎంజీఎంలో చేర్చడం జరిగింది. బీ గ్రూప్ బ్లడ్ కావలసి వస్తే సబ్బని వెంకట్ గొప్ప మనసుతో ముందుకు వచ్చి సహకరించడం జరిగింది. ఎంజిఎం ఆసుపత్రి, వైద్యుల ఆధ్వర్యంలో పెద్ద డాక్టర్లతో సంప్రదించి బ్లడ్ ఇవ్వడం జరిగింది. ఇంకా పాపకు సంబంధించిన అవసరాలను దగ్గర ఉండి గొప్ప మనసుతో చూసుకోవడం వైద్యులతో చెప్పడం అన్ని విధాలుగా సహకరించడం జరిగింది. ఇంత గొప్ప సామాజిక వేత్త 50 కిలోల బియ్యం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.



ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటో తారీకు నుండి ఏడవ తారీకు వరకు ఐసిడిఎస్ అధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ హాజరై



మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని తల్లులకు వివరించారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఇది పిల్లలకు మొదటి టీకాగా పని చేస్తుందని, పిల్లలలో ఐక్యూ పెరుగుతుందన్నారు. వీలైనంత త్వరగా బిడ్డకు ముర్రుపాలు పట్టించి, తల్లి డెలివరీ సిజరిన్, నార్మల్ డెలివరీ అయిన ముర్రుపాలు తప్పకుండా ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టరు రవీందర్, ఆశాలు ఇంద్ర, సంధ్య అంగన్వాడి టీచర్లు రమ, భాగ్య, రజిత, బాలింతలు పలువురు పాల్గొన్నారు.

భగత్ నగర్ దోపిడీ కేసులో ప్రధాన నిందితుల రిమాండ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భగత్ నగర్ లో గత నెలలో జరిగిన దోపిడీ కేసులో ప్రధాన నిందితులను వన్ టౌన్ పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన మహమ్మద్ రజాఉద్దీన్ (44), ఇతని కొడుకు మహమ్మద్ అజీమ్ రజా (24) లను ట్రాన్సిట్ వారెంట్ పై తీసుకువచ్చి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన క్రమంలో ప్రధాన నిందితులైన మహమ్మద్ రాజాఉద్దీన్, అజీమ్ రజా గతంలో మీరట్‌లో నమోదైన హత్య కేసులో గత నెల 28న సంబంధిత న్యాయస్థానాలలో లొంగిపోయి మీరట్ జైల్లో ఉన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు కోర్టును ఆశ్రయించి ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్లు పొందారు. అనంతరం పోలీస్ ఎస్కార్ట్ బృందం మీరట్‌కు వెళ్లి, మీరట్ జైలు అధికారుల నుండి ఇద్దరు నిందితులను తమ అదుపులోకి తీసుకున్నారు . కరీంనగర్కు తీసుకువచ్చిన అనంతరం ఇద్దరు నిందితులను ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి రిమాండ్కు తరలించారు.

కొత్తపల్లిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం..

బాలల రక్షణే ప్రథమ ప్రాధాన్యత...

తిమ్మాపూర్, ప్రభాత వార్త

తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శోభారాణి అధ్యక్షతన గురువారం "గ్రామ బాలల పరిరక్షణ కమిటీ" సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బాలల సంక్షేమం, భద్రతకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించి, అధికారులకు, కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు. 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు మెరుగైన రక్షణ, సంరక్షణ సేవలను అందించడం. సెమీ అర్బన్ ప్రాంతాలు మరియు అనాథ (ఆర్ఫన్) పిల్లల సమగ్ర డాటా సేకరణ చేపట్టడం. బాల్య వివాహాలు జరగకుండా కట్టడి చేయడం., గ్రామంలో బాల కార్మికులు భిక్షాటన చేయించే పిల్లలు ఎవరూ లేకుండా చూడటంతో పాటు, బడి బయట ఉన్న (డ్రాప్అవుట్) పిల్లలను మళ్లీ బడిలో చేర్పించేలా గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత, పల్లె దవాఖాన డాక్టర్ జవేరియా, ప్రధానోపాధ్యాయులు ఉమా, అంగన్వాడీ టీచర్ అరుంధతి, ఆశా కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

